




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 23, మే 2026 | 16 పేజీలు


## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు

## అన్ని రంగాల్లో అభివృద్ధి

# ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ విజయవంతం

రాష్ట్ర సంక్షేమం రెండు కళ్ళుగా ప్రజా ప్రభుత్వం ముందుకు

జిల్లా మంత్రిగా ప్రజా సమస్యల పరిష్కారం నా బాధ్యత..

జగిత్యాల జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేస్తాం

జగిత్యాల జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

2లో



## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా

# ప్రజా ప్రభుత్వం

ఇందిరమ్మ భీమా ప్రపంచంలోనే ఆదర్శం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల్లలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక్త జిల్లా స్థాయి సభ

సిరిసిల్ల బ్యూరో , మే 22, ప్రభాతవార్త అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.



## ఇద్దరి ప్రాణాలను బలితీసుకున్న ఈత సరదా..

### మృత్యువు లోను వీడని

# స్నేహబంధం..

మానేరు వాగులోకి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే సిరిసిల్ల,శాంతినగర్ కు చెందిన ఎదురుగట్ల హరిచరణ్,వేములవాడ, ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన అల్లం మణికంఠ ఇద్దరు ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నారు. వీరిద్దరూ మరి కొంతమంది స్నేహితులతో శుక్రవారం ఉదయం ఏడు గంటల సమయంలో స్నానం చేయడానికి తంగళ్ళ పల్లి మండల పరిధిలోని గోపాల్ రావుపల్లి గ్రామ శివారులో గల మానేరు వాగులోకి వెళ్లి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు ఇద్దరు నీటిలో మునిగి మృతి చెందారు. మృత్యువులోను స్నేహబంధం వీడలేదు.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



2లో

## ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి

# అందించడమే లక్ష్యం

అభివృద్ధికి భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించడమే లక్ష్యమని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సమర్థవంతంగా జరిగిందని, క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి సభ శుక్రవారం జరిగింది.

2లో



## కేసీఆర్ ప్రభుత్వమే

# మళ్ళీ వచ్చేది..!

ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విసుగెత్తి పోయారు

ప్రజా చైతన్యంతో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తీసుకు వస్తాం

రామగుండం మెంబబర్‌షిప్ ఇంచార్జి ఏనుగు రవీందర్ రెడ్డి



చొప్పదండి,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన పై విసుగెత్తి పోయారని, మళ్లీ తెలంగాణ ప్రజలు కేసీఆర్ సార్ ప్రభుత్వం కావాలని కోరుతున్నారని, తప్పకుండా కెసిఆర్ సార్ పాలనను తీసుకు వచ్చేందుకు ప్రజా చైతన్యంతో సాధిస్తామని రామగుండం 2లో

# దాసరి మనోహర్‌రెడ్డి పదేళ్ల దోపిడీపై బహిరంగ చర్చకు సిద్ధం

**-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సవాల్**

**-వనరులను కొల్లగొట్టి విద్యా సంస్థల పేరిట విద్య విధ్వంసం చేశారని విమర్శ**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పదేళ్ల దోపిడీపై బహిరంగ చర్చకు సిద్ధమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సవాల్ విసిరారు. శుక్రవారం పెద్దపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లికి ఏం చేశాడు అనేది ప్రజలకు తెలుసన్నారు. బిఆరఎస్ పార్టీ అబద్ధాలతో పుట్టిన పార్టీ అని, దాసరి మనోహర్ రెడ్డి అబద్ధాలు మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ప్రజల మధ్య పోరాటం చేసిన వ్యక్తి ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు అని పేర్కొన్నారు. పేద ప్రజల డబ్బులతో పెద్దపల్లిలో విద్యా సంస్థల పేరిట విద్య విధ్వంసం సృష్టించారని, నియోజకవర్గంలోని వనరులను కొల్లగొట్టిన చరిత్ర మనోహర్ రెడ్డిదని విమర్శించారు. గత 40 ఏళ్లుగా ఎంతో మంది ఎమ్మెల్యేలుగా పని చేశారని, కానీ గత 10 ఏళ్లలో దాసరి మనోహర్ రెడ్డి ఏ ఎమ్మెల్యే చేయని విధ్వంసాన్ని చేశారన్నారు. రెండున్నర సంవత్సరాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణం అభివృద్ధి దిశలో ముందుకు సాగుతుంటే, ఆయన గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి లేదన్నారు. ఓడిపోగానే రెండున్నర ఏళ్లుగా ఇంట్లో కుంభకర్ణుడిలా పడుకొని ఇప్పుడు ఒక్కసారిగా ప్రజలు గుర్తుకు వచ్చారా అని ఎద్దేవా చేశారు. గత 10 ఏళ్లలో మనోహర్ రెడ్డి చేసిన అభివృద్ధిపై, రెండున్నర ఏళ్లలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణా రావు చేసిన అభివృద్ధిపై ఎక్కడికైనా వచ్చి చర్చించడానికి తాను సిద్ధమన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలకు మట్టి వనరులను ఎమ్మెల్యే విజయ రమణా రావు ఉచితంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందిస్తుంటే జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. గతంలో మనోహర్ రెడ్డి వేధింపులతో గ్రానైట్, బండ క్వారీల నిర్వాహకులు నష్టాల్లోకి వెళ్లి వ్యాపారాలు వదులుకున్నారని, ప్రస్తుతం ఎమ్మెల్యే విజయ రమణా రావు రావడంతో సంతోషంగా పనులు చేసుకుంటున్నారన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం, సేవకుల ప్రభుత్వం నడుస్తుందని, తాము సేవకుల్లా పని చేస్తున్నామని, బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి హితవుపలికారు. ఇప్పటికే ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు జరిగిందని, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణా రావు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు , గుజ్జుల కుమార్, కొమ్ము సుధాకర్, మంథని నర్సింగ్, ముత్యాల నరేష్, పాల్గొన్నారు.

# మహిళా సాధికారత సదస్సు హక్కులు,చట్టాలపై మహిళలకు అవగాహన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ చలిగల్ గ్రామంలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఖి99 డేస్ యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికఖిలో భాగంగా ఉపాధి హామీ కూలీలకు, మహిళలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది స్వప్న,గౌతమి, హేమశ్రీ మాట్లాడుతూ మహిళల భద్రత, హక్కులు,ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు.ముఖ్యంగా ఖిబేటి బచావో బేటి పఢావోఖిలో భాగంగా బాలికా విద్య ప్రాముఖ్యత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్,సోషల్ మీడియా దుష్ప్రభావాలు,మొబైల్ వ్యసనంపై అవగాహన కల్పించారు.మహిళల రక్షణ కోసం రూపొందించిన పోక్సో చట్టం,గృహహింస నిరోధక చట్టం,వరకట్న నిషేధ చట్టం,పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం పి.సి.పి.ఎన్.డి.టి చట్టాల గురించి అవగాహన కల్పించారు.అలాగే,మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అందుబాటులో ఉన్న ఫైనాన్షియల్ స్కీమ్స్,మిషన్ వాత్సల్య,దత్తత ప్రక్రియ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బి.బి.బి.పి, పోష్ యాక్ట్ ,పి.సి.పి.ఎన్.డి.టి



చట్టాలకు సంబంధించిన ఐ.ఇ.సి మెటీరియల్‌ను పంపిణీ చేశారు.అత్యవసర సమయాల్లో మహిళలు పోలీస్ హెల్ప్‌లైన్ 100,సఖి కేంద్రం 181,చైల్డ్ హెల్ప్‌లైన్ 1098,సైబర్ క్రైమ్ 1930, వయోవృద్ధుల హెల్ప్‌లైన్ 14567,డ్రగ్స్ వ్యసన విముక్తి హెల్ప్‌లైన్ 144416 నంబర్లను ఆశ్రయించాలని సూచించారు.మహిళల అభివృద్ధి,భద్రత,స్వయం సాధికారతే లక్ష్యంగా భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని సిబ్బంది పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కూలీలు,మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది

## పోరండ్లలో వడదెబ్బకు వ్యక్తి మృతి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



రెండు రోజుల క్రితం వ్యవసాయ పనులకు వెళ్లి వడదెబ్బకు గురైన మండలంలోని పోరండ్ల గ్రామానికి చెందిన ఆరెల్లి పరశురాములు (62) చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతుండడంతో వ్యవసాయ పనులకు వెళ్లి రైతులు, కూలీలు, ఆయా వర్గాల ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. మంగళ వారం వ్యవసాయ పనులకు వెళ్లి వచ్చిన పరుశరాములు అస్వస్థతకు గురయ్యారు. రెండు రోజులుగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. ఆయనకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

## ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన మహిళ

**-చికిత్స పొందుతూ మృతి**

వీణవంక, ప్రభాత వార్త:



వీణ వంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన గొట్టే రజిత ను భూవివాదం విషయములో జరుగుతున్న గొడవల కారణంగా ఈ నెల 17 న తమ సమీప బంధువులైనా గొట్టే వెంకయ్య, బాలకృష్ణ, కిషోర్,స్వాతీలు దుర్భాషాలాడడముతో మనస్థాపానికి గురై పురుగులమందు త్రాగగా, గమనించిన వారు వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందినట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.మృతురాలు కుమారుడు అజయ్ ఫిర్యాదు మేరకుపై నలుగురిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు శుక్రవారం ఆయన తెలిపారు

## కనగర్తిలో మంటలకు గొర్రె పిల్లల మృతి : 2లక్షల నష్టం

**-ఓదెలలో మంటలు ఆర్పిన జిపి సిబ్బంది**



ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం కనగర్తి గ్రామ సమీపంలోని పొలాల్లో శుక్రవారం మంటలు వ్యాపించి సుమారు 15 గొర్రె పిల్లలు కాలిపోయి మృతి చెందాయి. భీమిని మండలం విగం గ్రామానికి చెందిన కొండ కుమార్ 15 రోజులుగా కనగర్తికి వచ్చి రైతుల పొలాల్లో గొర్రెల మంద వేస్తున్నాడు ఈ క్రమంలో మొగిలి రమేష్ పొలంలో గొర్రెల మంద ఉండగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఈ ఘటనలో సుమారు 15 పిల్లలు, సెల్లులు నగదు డబ్బులు కాలిపోవడంతో సుమారు 2 లక్షల నష్టం సంభవించింది. ఇందులో కొన్ని గొర్రె పిల్లలు చనిపోయిన కనబడగా మిగతా గొర్రెపిల్లలు ఎక్కడికి వెళ్ళిపోయాయో ఇంకా వాటి ఆచూకీ తెలియలేదు ఈ ఘటనను స్థానిక సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి కుమార్ వెంటనే తహసిల్దార్ కు తెలుపగా సంఘటన స్థలానికి ఆర్ ఐ గౌతమ్ చేరుకొని జరిగిన నష్టాన్ని పరిశీలించినారు గ్రామస్తులు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అలాగే గురువారం ఓదెలలో ఐకెపి కొనుగోలు కేంద్రం సమీపంలో పొలాల్లో చెలరేగిన మంటలను ఎలాంటి నష్టం వాటిల్లకుండా గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ తన గ్రామపంచాయతీ సిబ్బందితో వాటర్ ట్యాంక్ సహకారంతో మంటలను ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పింది గ్రామపంచాయతీ సిబ్బందిని సర్పంచ్ సతీష్, గ్రామస్తులు అభినందించారు

# నేరాలు-దారుణాలు

## దోపిడిలకు, దొంగతనాలకు పాల్పడుతున్న 8మంది అరెస్టు.. రిమాండ్:ఏసిపి మాధవి



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 11మంది వ్యక్తులు గత కొంత కాలంగా వైట్ కాలర్ ముసుగులో జీవనం కొనసాగిస్తూ.. అనేక దొంగతనాలకు, దోపిడిలకు పాల్పడుతూ జీవనం గడుపుతున్నారని, రెండు రోజుల క్రితం ఎడ్లను కొనుగోలు చేసి వస్తున్న ఇద్దరు రైతులపై 11మంది ఒక్కసారిగా దాడి చేసి, భయభ్రాంతులకు గురి చేసి, దుబ్బమల్లిఖార్జున స్వామి ఆలయం వైపుగా తీసుకెళ్లి వారి వద్ద ఉన్న నగదుతో పాటు బంగారం దోచుకున్న సంఘటన ఈ ప్రాంతంలో భయభ్రాంతులకు గురి చేసింది. శుక్రవారం 11మందిలో జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేసారు. అరెస్టు చేసిన మందిని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి విలేకరుల సమావేశంలో హాజరుపర్చారు. హుజురాబాద్ ఎసిపి తెలిపిన వివరాల ప్రకారంగా ఈ నెల 20వ తేదిన 11మంది గుర్తుతెలియని వ్యక్తులు జమ్మికుంట పాత మున్సిపాలిటీ కార్యాలయం వద్ద వాహనంలో తరలిస్తున్న ఎద్దులను అడ్డగించి, ఇద్దరు వ్యక్తులపై దాడి చేసినట్లు ఆమె తెలిపారు. అనంతరం ఈ ఇద్దరిని స్థానిక ఎఫ్‌సిఐ గోదాంల సమీపంలోకి తీసుకెళ్లి బంగారు ఉంగరంతో పాటు ఫోన్ పే ద్వారా 38వేల రూపాయలు బలవంతంగా వసూలు చేసారని, అంతేకాకుండా నిందితులు ఆ ఇద్దరు వ్యక్తులను లక్ష రూపాయలు ఇవ్వాలని ఒత్తిడి తీసుకువచ్చారని ఆమె వెల్లడించారు. ఎద్దులు కొనుగోలు చేసిన వస్తున్న వారు గట్టిగా అరుపులు అరవడంతో నిందితులు అక్కడి నుండి పారిపోయినట్లు ఎసిపి పేర్కొన్నారు. జరిగిన సంఘటనపై గురువారం రాత్రి సైదాబాద్ ఎక్స్‌రోడ్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న సమీపంలో 8మంది అనుమానస్పదంగా కనబడడంతో వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎసిపి మాధవి వెల్లడించారు. విచారణలో వారు నేరం అంగీకరించినట్లు ఆమె తెలిపారు. వారిలో పల్లపు ఈశ్వర్, పల్లపు అశోక్, ఎల్కపల్లి ప్రసాద్, చొక్కరపు అఖిలేష్, ముగ్గుల రాకేష్, పల్లపు మహేష్, పల్లపు మహేష్, తప్పెల్ల వంశీలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 14వేల రూపాయల నగదుతో పాటు అరతులం బంగారం ఉంగరాన్ని నాలుగు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎసిపి మాధవి వెల్లడించారు. జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్‌లో రెండు మాసాల క్రితం ఒక వైన్ షాపు వద్ద గొడవలు సృష్టించి భయభ్రాంతులకు గురిచేసినారని పలువురు పట్టణ వాసులు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణగౌడ్, ఎస్సై శ్రీనివాస్, పలువురు పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## చోరికి పాల్పడ్డ ముగ్గురిలో..ఒకరి అరెస్ట్

**సొత్తుతో పాటు వాహనాలు స్వాధీనం...ఎస్సై**

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము లో నీ చల్లూరు ప్రభుత్వఉన్నత పాఠశాలలో చోరీకి పాల్పడిన ముగ్గురిలో ఒక వ్యక్తి నీ అరెస్ట్ చూపుతూ, ,సొత్తుతో పాటు చోరీకి పాల్పడిన వాహ నాలకు స్వాధీన చేసుకొన్నట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.శుక్రవారం పోలీస్ స్టేషన్ లో విలేఖర్లతో మాట్లాడుతూ శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన కాటి మహేశ్, మహమ్మద్ బాబా,మరో బాల నేరస్థుడు ముగ్గురు కలిసి చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం తెల్లవారు జామున ల్యాబ్ రూము లో తలుపు పగుల గొట్టి ఆరు బ్యాటరీలను వారు తెచ్చుకొన్న ఆటోలో ఎలాబాక గ్రామము ద్వారా శంకరం పట్నం చేరుకొని ,ఆ బ్యాటరీ లను కారులోకి ఎక్కించి తరలించారని తెలిపారు.దీనికి ముందు చోరీ పై ప్రధానోపాధ్యుడు సంపత్ ఫిర్యాదు మేరకు సంఘటన స్థలములోని గుర్తులు,సీసీ కెమెరాల ద్వారా ఆరు గంటల్లో నిందితులను గుర్తించి,వారిని పట్టుకోవడానికి వెళ్లగా ప్రధాన నిందితుడు మహేశ్ ప రారయ్యాడని,బాబాతో పాటు మైనర్ నేరస్థుడు దొరికారని,వీరితో పాటు సొత్తును ,వాహనాలను స్వాధీన చేసుకొన్నట్లు సమావేశం లో ఆయన వెల్లడించారు. కాగా అనేక చోరీ కేసులలో నిందితులుగా ఉన్నారనే ఉద్దేశ్యం విచారణ కొనసాగు తుందని ఎస్సై వి వరించాడు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో కోరుట్ల-ఒడ్యాడ్ బస్సు సౌకర్యం ప్రారంభం

**గ్రామీణ ప్రజల్లో హర్షం.. విద్యార్థులు, ఉద్యోగులకు ఊరట**

భీమారం, ప్రభాతవార్త:



ఎన్నో రోజులుగా ప్రజలు ఎదురుచూస్తున్న కోరుట్ల నుండి భీమారం మండలం ఒడ్యాడ్ గ్రామం వరకు బస్సు సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో శుక్రవారం ప్రారంభమైంది. ఈ కొత్త బస్సు సౌకర్యం ప్రారంభం కావడంతో ఆయా గ్రామాల ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. గ్రామీణ ప్రాంత ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, రైతులు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను గుర్తించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆర్టీసీ అధికారులతో ప్రత్యేకంగా చర్చించి బస్సు సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు స్థానికులు తెలిపారు. ఈ బస్సు సౌకర్యం వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకునే అవకాశం కలగగా, ఉద్యోగులు కూడా సౌకర్యవంతంగా ప్రయాణించగలరని ప్రజలు పేర్కొన్నారు. రైతులు, గ్రామీణ ప్రాంత ప్రజలు తమ అవసరాల కోసం పట్టణాలకు వెళ్లేందుకు ఇకపై ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సేవాభావాన్ని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు కానుగంటి శ్రీనివాస్, బొమ్మెన ప్రశాంత్, ఉపసర్పంచ్ కంచి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు సేంద్రియ సాగుపై అవగాహన

భీమారం, ప్రభాతవార్త:

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం శుక్రవారం భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో నిర్వహించారు. రైతులకు ఆధునిక సాగు విధానాలు, సేంద్రియ వ్యవసాయం ప్రాధాన్యతపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులు, వర్మీ కంపోస్ట్ వంటి సహజ ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. అధికంగా యూరియా వాడటం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు పంటల దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న సన్నగింజ వరి రకాల సాగు, పంట మార్పిడి విధానాల వల్ల రైతులకు అధిక లాభాలు సాధ్యమవుతాయని వివరించారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారి నరేందర్ మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, నేల నాణ్యతకు తీవ్ర నష్టం జరుగుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రవణ్ ఆయిల్ పామ్ సాగులో పాటించాల్సిన మెళకువలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వ్యవసాయ అధికారులు, పలువురు రైతులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## దేశానికి తెలంగాణ రోల్ మోడల్

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**కొండాపూర్ ఘటన బాధాకరం**

**బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

మేడిపల్లి /భీమారం, ప్రభాతవార్త:



దేశంలో అమలు అవుతున్న పలు సంక్షేమ పథకాల విషయంలో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవల మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని శివగంగ కోనేరు వద్ద ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందిన శివ, శర్విందు, మహాన్విత కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటన ఎంతో బాధాకరమని పేర్కొంటూ, మృతుల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం మేడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో 22 మంది లబ్ధిదారులకు రూ.22 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా రూ.5 లక్షల 76 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 19 మందికి అందజేశారు. భీమారం మండలంలో కూడా రూ.19 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులు, రూ.5 లక్షల 20 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నాయని అన్నారు. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్, తెలంగాణలో అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని ఆదర్శంగా తీసుకున్నారని, కేరళలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాలు తెలంగాణ స్ఫూర్తితో అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కులగణన చేపట్టిన తర్వాతే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియపై దృష్టి సారించిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. కుల, మత, రాజకీయ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. త్వరలో అమలు చేయనున్న ఇందిరమ్మ భీమా పథకం దేశంలోనే కాక ప్రపంచంలో కూడా ప్రత్యేక పథకంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజా సంక్షేమమే లక్ష ్యంగా పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు రాష్ట్రవ్యాప్తంగా వేగంగా కొనసాగుతున్నాయని, ఈ పథకం పేదల సొంతింటి కలను నిజం చేయడంతో పాటు వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# కోరుట్ల వార్త

## తక్కలపల్లిలో కొన్ని వేల సంఖ్యలో ఈతవనం దగ్ధం

కథలాపూర్ ప్రభాతవార్త,



కథలాపూర్ మండలంలోని తక్కలపల్లి గ్రామ శివారులో శుక్రవారం వేల సంఖ్యలో ఈతవనం అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు మెట్పల్లి ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించగా అది వచ్చేలోపు వనమంతా మంటలు విస్తరించి సుమారు ఐదు వేల ఈతవనం దగ్ధం కావడంతో గీతకార్మికులు ఉపాధి కోల్పోయారు. వేల సంఖ్యలో ఈత వనం దగ్ధం కావడంతో తాము ఉపాధి కోల్పోయామని. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు కోరారు

## పామాయిల్ తోట దగ్ధం వీధిన పడ్డ రైతు కుటుంబం



కథలాపూర్ ప్రభాతవార్త,

సిరికొండ గ్రామంలోని రైతు అల్గొట్ ప్రమోద్ కు సంబందించిన ఎకరంనరా పామాయిలు తోట దానికి సంబందించిన డ్రిప్ సిస్టమ్ ప్రమాదవసత్తు పూర్తిగా దగ్ధం అయిందని గ్రామస్తులు తెలిపారు, రైతు ప్రమోద్ నాలుగు సంవత్సరాలుగా కష్టపడగా చేతుకు అందిన పంట కాలి భూడిది అవ్వడంతో రైతు కన్నీటి పర్వంతం అయ్యాడు, నష్టపోయిన నా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు అల్గొట్ ప్రమోద్ కోరాడు

## అన్నదాత దుఃఖీభవ..

**కొనుగోళ్లలో జాప్యం..**

**మండల రైతుల్లో తీవ్ర ఆందోళన**

మేడిపల్లి/ భీమారం, ప్రభాతవార్త :

మండలంలోని పలు గ్రామాల్లో రైతుల పరిస్థితి "అన్నదాత సుఖీభవ" కాకుండా "అన్నదాత దుఃఖీభవ"గా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ నెలలోనే మక్కల కొనుగోళ్లు ప్రారంభించిన ప్రభుత్వం ఇప్పటికీ పూర్తిస్థాయిలో కొనుగోళ్లు పూర్తి చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి రైతు వద్ద పరిమిత స్థాయిలో మాత్రమే మక్కలను కొనుగోలు చేయడం, అధిక దిగుబడిని ప్రభుత్వం స్వీకరించకపోవడంతో రైతులు చివరకు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో తక్కువ ధరకే తమ పంటను విక్రయించాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. ఇక వరి ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి కూడా అంతే దయనీయంగా ఉందని రైతులు చెబుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా నిల్వ చేసిన ధాన్యం రోజులు గడుస్తున్నా తూకం వేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గన్ని సంచుల కొరత, లారీలు అందుబాటులో లేకపోవడం, సరైన మౌలిక వసతులు లేకపోవడం వల్ల రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రైస్ మిల్లులకు నేరుగా ధాన్యం తరలిస్తే రవాణా ఖర్చులు చెల్లిస్తామన్న అధికారుల మాటలపై రైతులకు విశ్వాసం కలగడం లేదని తెలుస్తోంది. మరోవైపు మిల్లర్ల



పేరిట, సంచి తూకం పేరుతో రెండు నుంచి మూడు కిలోల వరకు రైతులు నష్టపోతున్నారని ఆరోపిస్తున్నారు. తేమ, తరుగు పేరుతో కోతలు విధించడం ఇప్పటికీ కొనసాగుతూనే ఉందని రైతులు మండిపడుతున్నారు. ఈ సమస్యలపై మండల కేంద్రంలోని రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తాం

**-జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22, ప్రభాతవార్త :**



అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ అన్నారు. శుక్రవారం సమీకృత కల్లెక్టరేట్ భవన సముదాయములోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా జిల్లా స్థాయి సమావేశానికి అదనపు కలెక్టర్ ఎం డెవిడ్, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ అనిల్, జిల్లా రెవెన్యు అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మెన్ ఆకాష్, ఆసిఫాబాద్ రాజస్వ మండలధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు , మహాలక్ష్మి, గృహ జ్యోతి, సన్న రకం వరి ధాన్యానికి క్వింటళుకు 500 రూపాయల భోనస్, చేయూత పెన్షన్, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్, మహిళా శక్తి బ్యాంకు లింకేజి ద్వరా వడ్డిలేని ఋణాలు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరలు వంటి సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడం జరుగుతుందన్నారు. వచ్చే నెలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివె విద్యార్థులకు అల్పహారం, కుటుంబ జీవిత భీమా, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, దివ్యాంగ విద్యార్థులకు వాహనాలు, పంటల మార్పిడి, సేంద్రియ వ్యవసాయం, ఆయిల్ ఫాం సాగు వంటి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంట్నుదని పేర్కొన్నారు. సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేసి పేదవారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తిసుకోవాలన్నారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ రెవిన్యూ యం డెవిడ్ ముఖ్య మంత్రి సందేశం చదివి వినిపించారు. ఈ సందర్బంగా వ్యవసాయ, ఉద్యాన, గృహ నిర్మాణ, విద్యుత్, గ్రామిణాబివ్రుద్ది, పౌర సరఫరాల శాఖ అధికారులు తమ శాఖల అద్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**జిల్లా అభివృద్ధికి ఇదే కీలకం: కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: మే 22, ప్రభాతవార్త:**





శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ముఖ్యమంత్రి సందేశాన్ని సభకు చదివి వినిపించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారానే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, వేగంగా అందించడమే ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇప్పటికే గ్రామీణ, నియోజకవర్గ స్థాయిలలో ప్రజాపాలన సమావేశాలు పూర్తి చేసి ప్రజల నుంచి వచ్చిన అర్జీలు, సమస్యలను క్రోడీకరించామని కలెక్టర్ వెల్లడించారు. 99 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ డ్రైవ్‌లు నిర్వహించామని తెలిపారు. అదేవిధంగా విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతుల కల్పన, ఖిఅరైవ్ అలైవ్‌ఖి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు, రైతు వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించినట్లు వివరించారు. సమావేశంలో వ్యవసాయం, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ, సంక్షేమ శాఖల అధికారులు గత మూడు నెలల్లో తమ శాఖల ద్వారా చేపట్టిన పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. అలాగే రానున్న రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల రోడ్‌మ్యాప్‌ను సమర్పించారు. ప్రజాపాలన స్ఫూర్తిని ప్రతిబింబించేలా కలెక్టరేట్ ఆవరణలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మహిళా శిశు సంక్షేమం, డీఆర్‌డీఏ, మెప్మా తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లలో ప్రభుత్వ పథకాలు, వాటి అమలు తీరు, లబ్ధిదారుల వివరాలను ప్రదర్శించారు. కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులు స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాద్రి, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మోనిక, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, మే 22, ప్రభాతవార్త:**



రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్న కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండలం కేంద్రంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహసిల్దార్ సంతోష్ తో కలిసి సందర్శించి ధాన్యం నిల్వ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. జైపూర్ మండలం ముదిగుంటలో గల బి. ఎస్.వై. రైస్ మిల్, ఇందారంలో గల వరలక్ష్మి రైస్ మిల్ లను మండల తహసిల్దార్ వనజ రెడ్డి తో కలిసి సందర్శించి ధాన్యం ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, లారీలు వేచి ఉండకుండా తిరిగి పంపించాలని, ఈ క్రమంలో అవసరమైన అమాలిన సంఖ్య పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. టేకుమట్ల లోగల బాలాజీ గోదాం, కుందారంలో గల అన్నపూర్ణ రైస్ మిల్ గోదామును సందర్శించి ధాన్యం నిల్వ ప్రక్రియ త్వరగా ప్రారంభించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలో గల గాయత్రి రైస్ మిల్ ను తహసిల్దార్ పుష్పలతతో కలిసి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం ప్రక్రియ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సి. ఎం. ఆర్. లక్ష్యాలను వేగంగా పూర్తిచేసేలా రైస్ మిల్లుల యజమానులు అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన ఈత వనం గీత కార్మికులకు ధైర్యం చెప్పిన దావ వసంత సురేష్

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ నర్సింగపూర్ గ్రామంలో శుక్రవారం రోజున ప్రమాదవశాత్తు ఈత వనం దగ్ధం కాగా జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ ప్రమాద స్థలాన్ని సందర్శించి, కాలిపోయిన ఈత చెట్లను పరిశీలించారు. అనంతరం బాధితులైన గీత కార్మికులను ఆమె పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ కష్టపడి పెంచుకున్న ఈత వనం ఇలా అగ్నికి ఆహుతి కావడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికుల జీవనోపాధి దెబ్బతినకుండా ఉండేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రభుత్వ పరంగా తక్షణ నష్టపరిహారాన్ని వెంటనే అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆనంద్ రావు, మహేష్, మల్లేష్ గౌడ్, గంగారెడ్డి, వేణు రావు, చంద్ర రెడ్డి, సన్నిత్, మల్లేష్, మన్మోహన్, గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బట్టర్ మిల్క్ ప్యాకెట్ల పంపిణీ

**కాల్వ శ్రీరాంపూర్-ప్రభాతవార్త:**



మండల పరిధిలోని జాఫర్ ఖాన్ పేట్ గ్రామంలో శుక్రవారం ఐకేపీ సెంటర్ లో పని చేయు హమాలీ సభ్యులకు గ్రామ సర్పంచ్ యాదగిరి జోష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం బట్టర్ మిల్క్ పాకెట్స్ ని పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో తిప్పని శ్రావణి, శ్రవణ్, వార్డ్ మెంబెర్స్ చిన్న, సాగర్, మేడి రాజకుమార్, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితో రైతులకు అధిక ఆదాయం



**ఓదెల, ప్రభాతవార్త:** పంట మార్పిడి పద్ధతులు పాటించి రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తే రైతులకు అధిక దిగుబడులతో పాటు సుస్థిర ఆదాయం పొందవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు ఓదెల మండలంలోని కొలనూర్ రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన "రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో డాక్టర్ బి.సతీష్ చంద్ర రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షలు చేయించుకోవాలని, ధృవీకరించిన విత్తనాలనే కొనుగోలు చేయాలని సూచించారు. ఆయిల్‌పామ్ సాగుపై తిరుమల ఆయిల్‌పామ్ కంపెనీ సీఈఓ కేశు కళ్యాణ్ రైతులకు అవగాహన కల్పించారు.

## మాజీ ఎమ్మెల్యే దాసరి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**జూలపల్లి, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దాపూర్ కు చెందిన పల్లె ప్రదీప్ గౌడ్, పల్లె సిద్దు లు ఇంతకుముందు బిజెపి పార్టీలో సోషల్ మీడియా చేశారు. బిజెపి పార్టీ లో ఇష్టం లేక బిఆర్ఎస్ పార్టీలో చేర్దామని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో మాట్లాడి ఇష్టపూర్వకంగా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్షీ ్మ నరసయ్య ఉన్నారు.



# మెట్‌పల్లిలో రైతుల సమస్యలపై బీజేపీ ధర్నా

**ప్రతి గింజను వెంటనే కొనుగోలు**

**చేయాలని డిమాండ్**

**తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత**





**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మెట్ పల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఆర్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు ధోనికెల నవీన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ తరపున పలు డిమాండ్లు చేస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో యుద్ధ ప్రాతిపదికన కాంటాలు, గన్ని బ్యాగులు, హమాలీలు, లారీలు అందుబాటులో ఉంచి ప్రతి గింజను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తరుగు, తేమ, తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెడుతూ దళారులతో కలిసి అవకతవకలకు పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో తగినన్ని తార్పాలిన్లు ఏర్పాటు చేసి రైతులకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ధాన్యం లిఫ్టింగ్ చేసిన వెంటనే వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతు కన్నీళ్లు తుడవాల్సిన బాధ్యత పరిపాలన యంత్రాంగంపై ఉంది. రైతు రోడ్డెక్కిన తర్వాత స్పందించడం కాదు, రైతు రోడ్డెక్కాల్సిన పరిస్థితి రాకుండా చూడటమే నిజమైన పరిపాలన అని ధోనికెల నవీన్ పేర్కొన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రైతుల పక్షాన బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి వేణుగోపాల్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, కౌన్సిలర్లు బొడ్ల వసుధ నాగేష్, పుదుకారపు దివ్య కిషోర్, కోయల్కర్ స్రవంతి లింగేశ్వర్, మిట్టపల్లి కృష్ణమూర్తి, కలికోట శ్రీకాంత్, లోలాపు అనిల్, బత్తుల జగదీష్, పాసికంటి శ్రీనివాస్, సుంకే అశోక్, రమేష్ యాదవ్, భీమనాతి విజయ్, గుండవేని శేఖర్, నూనె క్రాంతి, శంభోజి వివేక్, తోకల సత్యనారాయణ, తోపారపు రాజేందర్, మర్రి నర్సయ్య, గుంటుక హనుమాన్లు, భోగ దత్తు, బొడ్ల అనిల్, అరిగేలా అజయ్, కనికారపు ప్రవీణ్, అంబల్ల జగన్, రాంపల్లి రఘుపతి, గుండు ప్రభాకర్, దండిక నరసయ్య, గుండు మోహన్, తల్లోజి భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## బక్రీద్ పండుగ ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలి

**మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి**



**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:** బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలో చేపడుతున్న ప్రత్యేక ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ వద్ద ఉన్న బిస్మిల్లా మసీద్ సమీపంలోని స్లాటర్ హౌస్‌ను, అలాగే వెంకట్రావుపేట ఈద్గా వద్ద జరుగుతున్న శానిటేషన్ పనులను అధికారులతో కలిసి చైర్మన్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ బక్రీద్ పండుగ నాటికి అన్ని పనులు పూర్తి చేసి ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ శానిటేషన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మైనార్టీ అధ్యక్షులు, మత పెద్దలు, శానిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొలంలో నిప్పు వద్దు నిండు ప్రాణం ముద్దు

**కొయ్యకాలకు నిప్పు పెడితే కేసులు తప్పవు**

**ఏసీపీ ప్రశాంత్ రెడ్డి హెచ్చరిక**

**కమలాపూర్:ప్రభాత వార్త.**ప్రస్తుతం మండుటెండలు, వడగాల్పులు తీవ్రంగా ఉన్న ఈ సమయంలో రైతులు నిరక్ష్యంగా, అనాలోచితంగా పొలాల్లోని కొయ్యకాళ్లకు నిప్పు పెట్టడం వల్ల పర్యావరణానికి తీవ్ర హాని జరుగుతోందని, భూమిపై ఉండే లక్షలాది సూక్ష్మజీవులు, మూగజీవాలు సజీవ దహనం అవుతున్నాయని కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, కమలాపూర్ పోలీసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ఉష్ణోగ్రతలు మరింత పెరిగి మానవాళికి పెనుముప్పుగా మారుతోందని హెచ్చరించారు. గురువారం ఆరెపల్లి, గుంటూరుపల్లి, శంబునిపల్లి, బావుపేట గ్రామాల శివార్లలో కొయ్యకాళ్లకు పెట్టిన మంటలు వందల ఎకరాలకు వ్యాపించి ఊర్లే కాలిపోయే పరిస్థితి ఏర్పడింద న్నారు.ఇందులో ఒక ట్రక్కు పూర్తిగా బూడిదైపోయింది. చిన్నపిల్లలు సైతం లోటలు, ముంతలతో నీళ్లు పోస్తూ మంటలార్పడానికి అవస్థలు పడ్డారు. స్వయంగా ఏసీపీ ప్రశాంత్ రెడ్డి కమలాపురం పోలీసులు, రాత్రి 10:30 గంటలకు సిబ్బందితో కలిసి ఆరెపల్లిబావుపేట శివార్లలోని పొలాల్లోకి వెళ్లి, రైతుల సహాయంతో పచ్చని చెట్ల మండలను అడ్డుపెట్టుకొని మంటల వేడికి, పొగకు ఉక్కిరిబిక్కిరవుతూ రాత్రంతా మంటలను ఆర్పడానికి తిప్పలు పడ్డారు.చీకట్లో ఎక్కడ బావులున్నాయో, ఎక్కడ గుంతలున్నాయో తెలియని స్థితిలో న,ఏసిపి వెంట ఉన్న సిబ్బంది ప్రాణాలకు తెగించి శ్రమించారు.ఒక్క నిప్పు రవ్వ వల్ల మన నోట్లోకి బుక్క రావడానికి సాయం చేసే ఎన్నో సూక్ష్మ జీవులు, నోరు లేని మూగజీవాలు, ఎంతో మంది రైతుల మోటార్లు, గుడిసెలు, విలువైన ఆస్తులు, మన తాతలు మురిపెంగా నాటిన పచ్చని చెట్లు, మనల్ని భరిస్తున్న భూదేవి అన్నీ బుగ్గిపాలయ్యాయి. ప్రత్యక్షంగా చూసి చలించిపోయిన ఎసిపి ప్రశాంత్ రెడ్డి,కళ్లల్లో తిరిగిన కన్నీళ్లు ఆ మంటల వేడికి చీకట్లోనే ఆవిరైపోయాయి.భూతల స్వర్గాన్ని బుగ్గిపాలు చేస్తే మన ముందు తరాలు మిగలవు. ఎనుకట మన రైతన్నలు ఈ పనులు చెయ్యలేదు. ఒకప్పటి లెక్క పల్లెల్లో చల్లదనం కరువైంది, చక్కటి గాలి కూడా నాశనమైంది. దీనికంతటికీ మనం చేసే ఈ ఘనకార్యమే కారణం. పొలాల్లో మంటలు వ్యాపిస్తే అక్కడికి ఫైర్ ఇంజన్లు కూడా వెళ్లలేవు. ఆర్పడానికి ప్రయత్నిస్తే చీకట్లో ఏ బావిలోనో పడే ప్రమాదం లేకపోలేదు. గురువారం రాత్రి ఎసిపి, పోలీస్ సిబ్బందికి అదే జరిగింది.అందుకే రైతన్నలారా, అక్కలారా, మీ ఇష్ట దైవం మీద ఒట్టేసి ఇకనుండి మంటలు పెట్టను, పెట్టనివ్వనని మాటివ్వండి. ఈ భూమి మీద జీవించే హక్కు అందరికీ ఉంది. స్వచ్ఛమైన గాలి, నీరు, వాతావరణం దక్కేలా ప్రతి ఒక్కరం తిప్పలు పడాలి అని ఎసిపి ప్రశాంత్ రెడ్డి కోరుతున్నారు.హార్వెస్టర్ల డ్రైవర్లకు చెప్పి పంటను కిందివరకు కోయించండి. ఎంత తిప్పలైనా పడుదాం కానీ నిప్పు పెట్టే అలవాటును మానుదాం. ఇక చాలు, మంటలు పెట్టే సంస్కృతికి చరమగీతం పాడుదాం అని అన్నారు. కొయ్యకాళ్లను తగలబెట్టడం వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంది. ప్రజలు దీనిని గుర్తించి తక్షణ నివారణ చేపట్టాలి. లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు.ఎవరైనా కొయ్యకాళ్లను తగలబెడితే వెంటనే..కమలాపూర్ ఎస్‌హెచ్‌ఓ 8712685125.. కమలాపూర్ ఎస్సై 8712685249 ..కమలాపూర్ పీఎస్ 8712685014..నెంబర్లకి సమాచారం ఇవ్వగలరని తెలిపారు.రైతన్నలు ఏసిపి ప్రశాంత్ రెడ్డి, పోలీసుల,ఈ మనోవేదనను అర్థం చేసుకొని సహకరిస్తారని ఆశిస్తున్నారు.మంటలు కాదు, మమతలు పంచుదాం. భూతల స్వర్గాన్ని కాపాడుకుందాం. అని తెలిపారు.

## మెట్‌పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రైసోద్దీన్‌కు సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన ఎండి రైసోద్దీన్ ని జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని కోరారు. పార్టీ బలోపేతానికి రైసోద్దీన్ నాయకత్వం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్, జిల్లా ఉపాధ్యక్షులు అమ్ముల రాహుల్, సాయి కుమార్, ఎండీ మోసిన్, జగిత్యాల అసెంబ్లీ అధ్యక్షులు కర్ణె భూమారెడ్డి, మెట్‌పల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని డిపో బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘ ఎన్నిక

**మంథని ప్రభాతవార్త:** మంథని డిపో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఎన్నికలో చీఫ్ అడ్వైజర్ గా వి ఐలయ్య , అడ్వైజర్ గా ఆర్.మొండయ్య, డిపో చైర్మన్ గా ఎడ్ల. రమేష్ , డిపో ప్రెసిడెంట్ గా ఏ .గోపి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆర్. రవితేజ, డిపో సెక్రటరీగా ఎస్. శేఖర్, కోశాధికారిగా టి. గణేష్, వైస్ ప్రెసిడెంట్ గా కె. ఆర్. రావు, వి.పి. సురేష్ జాయింట్ సెక్రెటరీగా గంధం రమేష్, పి పార్వతమ్మ, జి.సురేందర్ తో పాటు 10 మంది కమిటీ మెంబర్లను ఎన్ను కున్నారు. ఇట్టి సమావేశం లో వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కొరకు సమస్య లను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.



## డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు

**చందుర్తి ప్రభాతవార్త** గంజాయిని అరికట్టడానికి డాగ్ స్క్వాడ్ పోలీసులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు, జిల్లా డాగ్ స్క్వాడ్ బృందం, చందుర్తి ఎస్ఐ జిల్లేల రమేష్ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో పాన్ షాప్ లు, టీ స్టాల్ వద్ద స్మోక్ జోన్ ప్రాంతాలు, కిరాణా దుకాణాలలో డాగ్ స్క్వాడ్ ద్వారా తనిఖీలు చేపట్టారు, అలాగే తిమ్మాపూర్, రామన్నపేట, ఆశిరెడ్డి పల్లె తదితర గ్రామాల్లో కూడా తనిఖీలు చేపట్టారు, ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మహేష్ బీ,గితే ఆదేశాల మేరకు చందుర్తి మండలంలో గంజాయి ని నిరోధించడానికి ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలో డ్రంక్ డ్రైవ్ తనిఖీలు కూడా చేపట్టారు.

# సిరిసిల్ల వార్త

## వివోఏ ల వేతనాలు పెంచండివేతనాలు పెంచే వరకు అగని సమ్మె

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండల సమైక్య కేంద్రములో వివోఏ ల మండల నాయకురాలు వరలక్ష్మి,మండల కార్యదర్శి సుమలత ఆధ్వర్యములో శుక్రవారం నీరవదిక సమ్మె నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ వివోఏల కనీస వేతనం 20 వేలకు పెంచాలి. అర్హత కలిగిన వివోఏ లను సీసీ లుగా పదోన్నతి కల్పించాలి.హెల్త్ కార్డులను అందించి,20 లక్షల భీమా సౌకర్యం కల్పించి,ట్యాబ్ లను



అందజేయాలని,సేర్పు ఉద్యోగులుగా గుర్తించి, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని అన్నారు.ఈ డిమాండ్లను అమలు చేసే వరకు సమ్మె విరమించబోమని తెలిపారు.ఈ కార్యక్రమములో సుధారాణి,లక్ష్మి ఎబాయి,సరిత,రమ్య,భారతి,కవిత,మంజుల,లక్ష్మి,స్వాతి,మండల వివోఏ లు పాల్గొన్నారు

## సిరిసిల్ల నేతాజీ కళాశాలలో నేడు క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

స్థానిక సిరిసిల్ల పట్టణంలోని నేతాజీ డిగ్రీ కళాశాలలో శనివారం భారీ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీల లో ఓవర్సీస్ సంస్థలలో ఖాళీగా ఉన్న డిజిటల్ మార్కెటింగ్, యు ఎస్ ,ఐ టి రిక్రూట్‌మెంట్, టెక్నికల్ రిక్రూటర్, రెస్యూమ్ అనలైజర్, హెచ్ ఆర్, అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీకి ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 2023 నుండి 2026 విద్యా సంవత్సరాల మధ్య డిగ్రీ, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంసీఏ, పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంపస్ డ్రైవ్ ఎంపిక విధానం రెండు దశల్లో ఉంటుందని కళాశాల చైర్మన్ జూపల్లి పృధ్వీదర్ రావు తెలిపారు. మొదటి రౌండ్‌లో ఖిసెల్ఫ్ ఇంట్రడక్షన్ఖి, రెండో రౌండ్‌లో అభ్యర్థుల రెస్యూమ్ (రెస్యూమ్ ) లో పేర్కొన్న నైపుణ్యాల (స్కిల్స్ ) ఆధారంగా ప్రశ్నలు ఉంటాయని, అభ్యర్థులు పూర్తి సన్నద్ధతతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన సూచించారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి సిరిసిల్ల, హైదరాబాద్, బెంగళూరు లొకేషన్లలో పోస్టింగ్ ఉంటుందని, ఏడాదికి రూ. 1.2 లక్షల నుండి రూ. 4 లక్షల వరకు వేతనం లభిస్తుందని వెల్లడించారు. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం 94411 30188, 98853 33511, 86886 66066 నంబర్లను సంప్రదించవచ్చని కళాశాల యాజమాన్యం ప్రకటనలో తెలిపారు.

## అగ్నిప్రమాద బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలని వినతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని అనంతారం గ్రామంలో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని శుక్రవారం స్థానిక తహసీల్దార్ సురేష్ కు అధికారులకు వినతి అందజేశారు.గ్రామానికి చెందిన రైతుల వరి పంటలు,వరి కుప్పలు,బోరు సామా గ్రి అగ్నికి ఆహుతై తీవ్ర నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని భాధిత రైతులు అధికారిని వేడుకున్నారు.

## విజిట్ టు ద మ్యూజియం బస్సు ప్రారంభం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈ నెల 23 వ తేదీ వరకు యువజన, క్రీడ, టూరిజం వారోత్సవాలు కొనసాగుతున్నాయి . ఇందులో భాగంగా ..విజిట్ టు ద మ్యూజియం ఎట్ కరీంనగర్ లో బాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తరలి వెళ్లే ఆర్ టీ సీ బస్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి, జగన్ మోహన్ రెడ్డి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా యువజన, క్రీడల శాఖా అధికారి ఎ.రాందాస్ తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంట వెంట తూకం వేసి మిల్లులకు తరలించాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ పేర్కొన్నారు.మండలములోని కిష్టరావు పల్లె వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు.అనంతరం చింతలకుంటపల్లెలో ఉన్న శ్రీ లక్ష్మి సాయి,తాళ్లపల్లిలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర రైస్ మిల్లులను సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోళ్ల వేగవంతంగా పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు.మిల్లుల వద్ద అన్లోడింగ్ వేగవంతం చేయాలని యాజమాన్యాలను కోరారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి,వెంకట్రావు పల్లె సర్పంచ్ లు నవీన్ కుమార్,నవీన్,నాయకుడు మహేందర్ రెడ్డి,ఏ పి ఎం కుమార స్వామి,ఏఎంసి కార్యదర్శి హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## పదిలో టాపర్ లకు అలయన్స్ క్లబ్ సన్మానం



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 137తి ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో చదివి పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.మెమొంటోలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా క్లబ్ జిల్లా చైర్మన్ శ్రీనివాస్ అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండారి నర్సయ్య గౌడ్,జిల్లా పీఆర్వో పుల్లెల శ్యామ్, జిల్లా వైస్ గవర్నర్ విద్యాసాగర్,మండల ప్రధాన కార్యదర్శి బాలరాజు,సత్యనారాయణ,రాజెల్లయ్య,గుడిసె ఐలయ్య,దయ్యాల సురేష్,మొగిల్ల బాబు, పర్శ ఐలయ్య,కీసరి కనుకయ్య,కోహెడ భాస్కర్,వే ంగుల కార్తీక్,అంతటి తిరుపతి,దినేష్,కొమిరె శ్రీనివాస్,మహేష్,గడ్డం రవి,మ్యాకల ఐలయ్య,బండారి మాధవి,అంతటి సుజా త,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు పూర్తి చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు. కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పరిశ్రమల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి శుక్రవారం హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు రాజేందర్ రెడ్డి, కె.ఎస్.బి. కుమారి, ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, జిల్లా ఖజానా శాఖ అధికారి నవీన్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో నిర్వహించిన ఒక ఆధ్యాత్మిక కార్యక్రమంలో వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం పాల్గొన్నారు. గ్రామంలోని వేద పాఠశాల నిర్వాహకులు రాధాకృష్ణ పంతులు స్వగృహంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించగా ప్రభుత్వ విప్ పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందచేశారు. ప్రభుత్వ విప్ వెంట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గౌడన్నకు రక్ష కాటమయ్య రక్షణ కిట్లు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



గీతా కార్మికుల ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కి ట్లు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా అబ్కారీ శాఖ సీఐ ఎం శ్రీనివాస్ అన్నారు.ఇల్లంతకుంట మండల కేంద్రముతో రహీంఖాన్ పేట గౌడ గీతా కార్మికులకు శుక్రవారం ఆయన కాటమయ్య రక్షణ కిట్లను అందజేశారు.గీతా కార్మికులకు ప్రమాదాల భారీ నుండి కాటమయ్య రక్షణ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రణీత్ గౌడ్,సంతోష్,కోమల,రమేష్,ప్రశాంత్,గౌడ సంఘం సభ్యులు కొయ్యడ రాజయ్య,తిరుపతి గౌడ్,వెంకటేశం,అంతటి శ్రీనివాస్,ముంజ భాస్కర్ గౌడ్,కొయ్యడ చందు గౌడ్,పరుశరామ్ గౌడ్,మల్లేశం గౌడ్ పాల్గొన్నారు

## వల్లంపట్లలో ఉచిత కంటి వైద్య శిబిరం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల గ్రామంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.కాత్యాయని కంటి దవాఖాన సిరిసిల్ల ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి సర్పంచ్ నేరెళ్ల విజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి ఉచిత శిబిరాలు నిర్వహిస్తామని సూచించారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని భాధ్యతగా కాపాడుకోవాలని కోరారు.ఈ శిబిరంలో వైద్యులు గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు,కళ్లద్దాలు అందజేశారు.శస్త్ర చికిత్స అవసరమైన వారిని గుర్తించి ఉన్నత వైద్యానికి సిఫార్సు చేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గం,వైద్య సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆరుగాలం కష్టపడితే అమ్ముకోవడానికి రెండు నెలలా?

## -ప్రభుత్వ నిర్లక్ష్యంపై దావ వసంత సురేష్ ఆగ్రహం

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గుల్లపేట గ్రామంలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక రైతులు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, రైతులు ఆరుగాలం కష్టపడి నాలుగు నెలల పాటు శ్రమించి పండించిన పంటను, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అమ్ముకోవడానికి రెండు నెలల సమయం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగుల తీవ్ర కొరతతో పాటు, లారీ ట్రాన్స్పోర్టేషన్ సమస్యల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ధాన్యం కొనుగోళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో కొనుగోలు ప్రక్రియ సకాలంలో పూర్తయ్యేదని, ప్రస్తుత ప్రభుత్వంలో సగం కొనుగోళ్లు



కూడా పూర్తి కాలేదని విమర్శించారు. కెసిఆర్ హయాంలో రైతుబంధు, రైతు బీమా, 24 గంటల నాణ్యమైన కరెంటు వంటి పథకాలు అమలులో ఉండేవని గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం వట్టి గాలి మాటలతో కాలయాపన చేస్తోందని ఆరోపించారు. రైతులను ఇబ్బంది పెడుతున్న ఈ ప్రభుత్వానికి త్వరలోనే రైతులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆనంద్ రావు, సాగి సత్యం రావు, తిరుపతి, ఎండబెట్ల ప్రసాద్, రవీందర్ రావు, రాజన్న, బోగ గంగారం, రవీందర్ రెడ్డి, తోట మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత మహిళలు, చిన్నారులకు భరోసా సెంటర్ ద్వారా సత్వర సేవలు అందించాలి

## -భరోసా కేంద్రాన్ని సందర్శించిన అదనపు ఎస్పీ చేతన్ నితిన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ కేంద్రంలోని భరోసా సెంటర్‌ను అదనపు ఎస్పీ చేతన్ నితిన్, శుక్రవారం సందర్శించారు. లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ ద్వారా అందిస్తున్న న్యాయ సలహాలు, సైకాలజికల్ కౌన్సెలింగ్, వైద్య సేవలు తదితర అంశాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళల వేధింపులపై నమోదవుతున్న కేసులు, బాధితులకు అందిస్తున్న సేవలు, కేంద్రంలోని వాతావరణం మరియు సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, మహిళల రక్షణకు పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, చిన్నారులపై వేధింపులు, లైంగిక దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ ద్వారా సత్వర సహాయం, న్యాయ పరిరక్షణ, మానసిక ధైర్యం కల్పించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా పోక్సో, అత్యాచార కేసులు నమోదైన వెంటనే బాధితులను భరోసా సెంటర్‌కు తీసుకువచ్చి, చట్టపరంగా అందించాల్సిన సూచనలు, సేవలు తక్షణమే అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే భరోసా సెంటర్ సేవలపై విద్యార్థులు, మహిళల్లో మరింత అవగాహన పెంచేందుకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని భరోసా సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ సుప్రియ, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

# రైస్ మిల్లులో హమాలీ కార్మికుడు మృతి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామ పరిధిలో గల రైస్ మిల్లులో విషాద ఘటన చోటుచేసుకుంది. బీహార్ రాష్ట్రానికి చెందిన హమాలీ కార్మికుడు మనీష్ కుమార్ షా (32) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన సకలదేవ్ షా తన ఫిర్యాదులో తాను, మరికొందరు బీహార్ వాసులు చెప్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మి ‌ ్మ సాయి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో హమాలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపాడు. తన చిన్నమామ కుమారుడు మనీష్ కుమార్ షా కూడా వారితో పాటు పని చేస్తున్నాడని పేర్కొన్నాడు. ఈ నెల 21న ఉదయం హమాలీ పని ముగించుకొని టిఫిన్ చేసిన అనంతరం మనీష్ కుమార్ షా గదిలో విశ్రాంతి తీసుకుంటూ ఉండగా, మిగతా వారు పనులకు వెళ్లినట్లు తెలిపాడు. రాత్రి సుమారు 9 గంటల 30న. సమయంలో తిరిగి గదికి వచ్చి భోజనం కోసం మనీష్‌ను పలుమార్లు పిలిచినా స్పందించలేదని, అతనికి శ్వాస కూడా లేకపోవడంతో వెంటనే రైస్ మిల్ యజమాని రాజుకు సమాచారం అందించినట్లు చెప్పాడు. దీంతో అంబులెన్స్ సహాయంతో మనీష్ కుమార్ షాను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ విధుల్లో ఉన్న వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. మనీష్ కుమార్ షా మృతిపై ఎటువంటి అనుమానాలు లేవని ఫిర్యాదుదారు పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

# భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ తల్లి బోనాల జాతర

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ హబ్సీపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల జాతర అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలు ఆచారాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఇతర మతాలను గౌరవిస్తూనే, మన మూలాలను, సాంప్రదాయ పద్ధతులను పాటించాలని ఆయన సూచించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా, శాంతియుతంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, సర్పంచ్ జమున రాజేందర్, ఉప సర్పంచ్ గంగయ్య, పాక్స్ చైర్మన్ సందీప్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం, సమ్మిండ్ల శ్రీనివాస్, నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్, తిరుపతి, కృష్ణ, మాజీ ఎంపీటీసీ దామోదర్ రెడ్డి, అంజన్న, బోనగిరి నారాయణ, అంకం సతీష్, సునీల్, అంజి రెడ్డిలతో పాటు వార్డు సభ్యులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ని పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముకేష్ కన్నాకు ఇటీవల ఆపరేషన్ కావడంతో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం జగిత్యాలలో ముఖేష్ కన్నా ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీల తప్పుడు ఆరోపణలు



ఎప్పటికప్పుడు తిప్పికొట్టే చురుకైన కార్యకర్తగా ముఖేష్ కన్నా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ లో కీలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ముఖేష్ కన్నా త్వరగా కోలుకొని కాంగ్రెస్ పార్టీకి తన సేవలను అందించాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. మంత్రి వెంట జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. డీసీసీ అధ్యక్షులు గాజెంగి. నందయ్య, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# జగిత్యాల వార్త

# మండలంలో పకడ్బందీగా పెన్షన్ల వెరిఫికేషన్

## ఎంపీడీవో పర్యవేక్షణలో కదిలిన కార్యదర్శుల యంత్రాంగం

**బీర్పూర్ (ప్రభాత్ వార్త):** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో మండల వ్యాప్తంగా చేపడుతున్న పెన్షన్ దారుల వెరిఫికేషన్ ప్రక్రియ అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా సాగుతోంది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.పీ.డీ.వో భీమేష్ సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు అంకితభావంతో విధులను నిర్వహిస్తున్నారు. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా, క్షేత్రస్థాయిలో కార్యదర్శులు పడుతున్న నిరంతర శ్రమపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ సుదీర్ఘ సర్వే ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా బీర్పూర్ ఎంపీడీవో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. మండలంలోని కార్యదర్శులందరినీ సమర్థవంతంగా సమన్వయం చేస్తూ, ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను వెనువెంటనే పరిష్కరిస్తూ, కార్యదర్శుల్లో నిరంతరం నూతనోత్తేజాన్ని నింపుతున్నారు. తుంగూరుతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఇదే స్ఫూర్తితో కార్యదర్శులు నిరంతరం శ్రమిస్తున్నారు. నడవలేని స్థితిలో ఉన్న లబ్ధిదారుల వివరాలను స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మరియు కారోబార్‌లకు అందజేయాలని అధికారులు సోషల్ మీడియా ద్వారా కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సర్వే సేవలు అందేలా మండల యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోంది. బీర్ పూర్ మండల అధికారుల బాధ్యతాయుత నిర్వహణ, పంచాయతీ కార్యదర్శుల నిరంతర కట్టిన శ్రమ వెరసి.. పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియలో బీర్పూర్ మండలం జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తోందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పెద్దమ్మ తల్లి పండుగలో పాల్గొన్న తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ హబ్సీపూర్ గ్రామంలో జరిగిన పెద్దమ్మ తల్లి పట్నాలు, బోనాల పండుగలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి యువజన నాయకులు తాటిపర్తి సి.కే రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్ సోదరులను కాయకష్టానికి నిదర్శనంగా అభివర్ణించారు. కష్టపడి పనిచేసే ముదిరాజ్ సోదరులకు పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, వారు చేసే శ్రమకు తగిన ఆర్థిక ప్రతిఫలం దక్కాలని ఆకాంక్షించారు. పెద్దమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని కేవలం ఒక కులానికే పరిమితం చేయకుండా, యావత్ సమాజానికి మేలు జరిగే విధంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ముదిరాజ్ కులస్తుల ప్రధాన వృత్తి చేపల పెంపకమని, జగిత్యాల జిల్లాలోని సుమారు 750 చెరువులు, కుంటలపై మత్స్య పారిశ్రామిక సంఘాలకు ఆధిపత్యం ఉంటుందని గుర్తుచేశారు. అయితే, మత్స్యకారులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు కేవలం ఆలోచనలకే పరిమితమవుతున్నాయని, ఆచరణలో తగినంత సహాయం అందడం లేదని విమర్శించారు. జిల్లాలోని 750 చెరువులకు గాను కేవలం 250 చెరువుల్లోనే ప్రభుత్వం చేప నారు పోస్తోందని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, చెరువు విస్తీర్ణాన్ని బట్టి మత్స్య సహకార సంఘాలకు నేరుగా ఆర్థిక సహాయం అందించాలని, తద్వారా వారు సరైన సమయంలో నాణ్యమైన చేప నారును కొనుగోలు చేసుకుని అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంటుందని ప్రభుత్వానికి సూచించారు. చరిత్రలో ముదిరాజ్ సోదరులు సైనికులుగా, ధైర్యసాహసాలు కలిగిన వారియర్స్ గా గుర్తింపు పొందారని, మాట ఇస్తే నిలబడే గుణం వారి సొంతమని కొనియాడారు. ముదిరాజ్ సోదరులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించి, పెద్దమ్మ తల్లి ఆశీస్సులు పొందే అవకాశం కల్పించిన హబ్సీపూర్ గ్రామ ముదిరాజ్ సోదరులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## వెల్ది లో..ఉచిత వైద్య శిబిరం

మానకొండూర్,ప్రభాతవార్త:

మానకొండూరు మండల పరిధిలోని వెల్ది గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య



శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సాయికుమార్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో టీబి నివారణ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులను అందజేయడం జరిగిందని తెలిపారు. టీబి రోగులు ఆరు మాసాలు క్రమం తప్పకుండా మందులు వేసుకుంటే రోగం నయమవుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, వైద్యుల సూచన మేరకు మందులు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ది పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్.సాయి ప్రసాద్, గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, సూపర్వైజర్స్ అజి బాబా, హెచ్ ఏ సుమతి, స్వప్న, టీబి సూపర్వైజర్ సదానందం, కోఆర్డినేటర్ రాజబోస్, ఆశ వర్కర్లు ఎల్ల భాగ్య, అంజలి, ఎం.భాగ్య వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుల చావుకు సర్కార్ దే బాధ్యత.

### మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

పంట పండితే సంతోషించాల్సిన రైతన్న నేడు దుఃఖిస్తున్నాడని..



ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం అవుతుందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. రెండు నెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ఉంటూ, ధాన్యం కొనకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సకాలంలో అన్నం కొనుగోలు చేయకపోవడంతో అప్పులు తీర్చలేక, ఎండ వేడిమి కి తట్టుకోలేక రైతులు చనిపోతున్నారు. చిలాపూర్ గ్రామానికి చెందిన బాలయ్య రైతు ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పాశం అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి కూలీలకు మజ్జిగ పాకెట్స్ పంపిణీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామం లో ఉపాధి హామీ కూలీలకు శుక్రవారం సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, మండల అభివృద్ధి అధికారి రాజీవ్ మలహోత్రలు సంయుక్తంగా మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు సర్పంచ్, యంపిడిఓ కు కృతజ్ఞతలు తెలిపారు



## గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ ఘనంగా జయంతి వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషిన గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని కలెక్టర్ చిత్రా మిశ్రా కొనియాడారు.ఎం.భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి వేడుకలను శుక్రవారం కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి కలెక్టర్ తో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్



కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్యకు, ప్రగతికి భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని అన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రేణికుంట లో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి....

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం భారత దళిత ఉద్యమ పితామహుడు, గొప్ప సంఘ సంస్కర్త, విద్యా ప్రబోధకుడు మహనీయుడు శ్రీ భాగ్యరెడ్డి వర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూసమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనుభావుడు భాగ్యరెడ్డి వర్మ విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని నమ్మి, ఎన్నో పాఠశాలలను స్థాపించి బడుగు బలహీన వర్గాల్లో చైతన్యం నింపారు. సమానత్వం, స్వాభిమానం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవని .మన సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ విద్యను ఆయుధంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన ఆశయాలను మనం కొనసాగించాలి. యువత మంచి మార్గంలో నడిచి సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు కొర్రి వంశీ బావండ్ల ప్రవీణ్, కనపర్తి చంద్రశేఖర్ నాయకులు గుర్రాల మధుసూదన్ రెడ్డి,దాసరి మధుకర్ రెడ్డి,గోలి లక్ష్మారెడ్డి, కర్ర బాబు,ఆవుసుల రమేష్ గుంటి మహేశ్, బోయిని రమేష్, సెక్రటరీ శ్రీధర్,గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబంది పాల్గొన్నారు



# కరీంనగర్ వార్త

## వస్తువులపై ధరల ముద్రణ కోసం ఏబిజిపి దేశవ్యాప్త ఉద్యమం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఎంఆర్ పి ప్రస్తుతం వినియోగదారుల రక్షణ సాధనం కాకుండా, మార్కెటింగ్ , ధరల మోసం చేసే సాధనంగా మారిందని,మాక్సిమం రిటైల్ ప్రైస్ (ఎమ్మార్పీ)నియంత్రణ చట్టం తీసుకురావాలని , వస్తువులపై ధరల ముద్రణ కోసం ఏబిజిపి దేశవ్యాప్త ఉద్యమం నిర్వహిస్తుందని అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగమల్ల సురేష్,



జిల్లా అధ్యక్షుడు నలువాల రాజేందర్ , కార్యదర్శి సురభి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులకు జరుగుతున్న అన్యాయం, మోసాలపై ఏబిజిపి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. కంపెనీలు తమ ఇష్టానుసారం అత్యధిక ఎమ్మార్పీ పెట్టి తర్వాత భారీ డిస్కౌంట్లు ప్రకటించి వినియోగదారులను మోసం చేస్తున్నాయన్నారు. అసలు తయారీ ఖర్చుతో పోలిస్తే ధరలు అనేక రెట్లు పెంచుతున్నారని,ఆన్లైన్లో మాల్స్ లో ఒకే వస్తువుకు విపరీత ధర తేడాలు ఉంటున్నాయన్నారు. వినియోగదారుడికి అసలు ధర, లాభం, సరైన విలువ గురించి స్పష్టత ఉండడం లేదన్నారు. అందుకే ఎబిజిపి వినియోగదారులను చైతన్యవంతులు చేయడానికి, మోసాలను అరికట్టడానికి దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రధానంగా ఎం.ఆర్.పి పై గరిష్ఠ పరిమితి (సీలింగ్) నిర్ణయించే చట్టం తీసుకురావాలనీ,ఉత్పత్తిపై తయారీ ఖర్చు జీఎస్టీ చెల్లించిన మొదటి అమ్మకపు ధరపునిసరిగా ముద్రించాలనీ,మోసపూరిత డిస్కౌంట్ లపై నిషేధం విధించాలనీ, ఎమ్మార్పీ దుర్వినియోగాన్ని నియంత్రించేందుకు స్వతంత్ర కమిషన్/అథారిటీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ప్రధాన డిమాండ్లను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకు వెళ్లడానికి వినతిపత్రం సమర్పించినట్లు వారు సందర్భంగా పేర్కొన్నారు.

## వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలి

### మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కరీంనగర్ కలెక్టర్ చిత్ర మిశ్రాను వారి కార్యాలయంలో శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేసినట్టుమాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో...ధాన్యం కొనుగోలు లో అవకతవకలు నెలకొన్నాయన్నారు.జిల్లాలోని చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలు, తూకాల్లో మోసాలను అరికట్టి, తక్షణమే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. గత 45 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత తీవ్రంగా ఉందన్నారు.మట్టి తరలింపుపై ఉన్న శ్రద్ధ ధాన్యం కొనుగోళ్లపై పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యపు సంచులకు చెదలు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ....

### జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘసంస్కర్త అని ఆయన ఆశయాలను యువత కొనసాగించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను



మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ (మే 22,1888 ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్కర్త, ఆది, ఆంధ్ర సభ స్థాపకుడు. 19061933 మధ్య హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడనీ తెలిపారు. జగన్మిత్రమండలి, మన్యసంఘం, సంఘసంస్కార నాటకమండలి, అహింసా సమాజములను స్థాపించి హైదరాబాద్ ప్రాంతంలో సంఘ సంస్కరణలకై కృషిచేశాడు. అలాంటి మహనీయుని జయంతిని అధికారికంగా జరుపుకోవడం సంతోషకరమని తెలుపుతూ ఇలా జయంతిని వర్ధంతిలు జరుపుకోవడమే కాకుండా యువత వారి ఆశయాల్లో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జునస్వామి కౌన్సిలర్లు కొలుగురి సురేష్, కూతడి తిరుపతి, శీలం శ్రీనివాస్, చందా రాజు, మేనేజర్ జి రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్ ఐ భాస్కర్, వాణి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి రాష్ట్ర కమిటీలో కమలాపూర్‌కు పెద్దపీట

### ముగ్గురికి కీలక పదవులు

కమలాపూర్: ప్రభాత వార్త

.తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గంలో హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి ప్రాధాన్యం దక్కింది. కమలాపూర్‌కు చెందిన ముగ్గురు నేతలకు రాష్ట్ర స్థాయి పదవులు వరించాయి. హనుమకొండలోని వి గ్రాండ్ కన్వెన్షన్‌లో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఈ నియామకాలు జరిగాయి. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచందర్ చేతుల మీదుగా నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. పద్మశాలి కుల అభివృద్ధి, సంఘ బలోపేతం కోసం చేస్తున్న విశేష సేవలను గుర్తిస్తూ కమలాపూర్‌కు చెందిన తవ్వుట రవీందర్‌ను రాష్ట్ర కార్యదర్శిగా, సీనియర్ పాత్రికేయులు పులికంటి రాజేందర్‌ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, బొప్ప శివ శంకర్‌ను రాష్ట్ర ఈసీ మెంబర్‌గా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేతలు మాట్లాడుతూ, గ్రామస్థాయి నుంచి పద్మశాలి సంఘాలను బలోపేతం చేయడంతో పాటు చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, జిల్లా ప్రధాన కార్యదర్శి దిడ్డి రమేష్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొప్పెర వెంకట హరికిషన్, మేకల జనార్ధన్‌తో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా సంఘ నాయకులు పాల్గొన్నారు.



## మొక్కజొన్నలు కొనుగోలు చేయాలంటూ..

### జమ్మికుంటలో రోడ్డెక్కిన రైతులు..

### నెల రోజులుగా రైతుల పడిగాపులు..

### మార్కెట్‌లో అడుగడుగున మోసం.. దగా..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలో ఎక్కడ చూసిన రైతుల పరిస్థితి అమ్మపోతే అడవిగా.. కొనపోతే కొరవిగా.. తయారైంది. ఒక పక్క వరిధాన్యం అమ్ముకోవడానికి తిప్పలు పడ్డ రైతులు ఇప్పుడు మక్కజొన్నలు అమ్ముకోవడానికి నెల రోజులుగా అష్టకష్టాలు పడుతున్న సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట



వ్యవసాయ మార్కెట్‌లో చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మక్కజొన్నలు రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయడానికి మార్క్‌ఫెడ్ సంస్థకు అప్పగించినప్పటికి జమ్మికుంటలాంటి అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌లో దళారులు రాజ్యమేలుతున్నారు. రైతులు దివాలా తీస్తున్నారు. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని ఈ 8మండలాల రైతులే కాకుండా జమ్మికుంట మండలాన్ని అనుకుని ఉన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి, చిట్యాల, రేగోండ, టేకుమట్ల మండలానికి చెందిన వందలాది మంది రైతులు మక్కజొన్నలు తీసుకువచ్చి అమ్ముకోవడానికి నరకయాతన పడుతున్నారు. బాదలు బరించలేని రైతులు శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డుకు అడ్డంగా మక్కజొన్న లోట్‌తో ఉన్న ట్రాక్టర్లు పెట్టి ధర్నాకు దిగి రాస్తారోకో నిర్వహించారు. మక్కజొన్నలు అమ్ముకుందామని మార్కెట్‌కు వస్తే.. దళారులు అగ్గువ సగ్గువకు కొనుగోలు చేయడానికి తమపై ఒత్తిడి తెసున్నారని, జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలోని మిల్లులకు వెళ్లి మక్కలు కొనుగోలు చేయమంటే.. 1800-1900 వరకు క్వింటా అడుగుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. బ్రిడ్జి వద్ద మండతున్న ఎండలో రైతులు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. రైతుల ధర్నాతో ఇరువైపుల ట్రాఫిక్ స్థంబించిపోయింది. విషయం తెలుసుకున్న జమ్మికుంట పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి రైతులను శాంతింపజేసి ఆందోళన విరమింపజేసారు. ఇప్పటికైన నాయకులు, అధికారులు రైతుల మక్కజొన్న సమస్యలను మానవీయకోణంలో పరిగణలోకి తీసుకుని తక్షణమే కొనుగోలు సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేసారు.

## మున్సిపాలిటీలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

దళితుల్లో చైతన్యం నింపిన ఎం.వి భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... అణగారిన వర్గాల హక్కుల కోసం, అస్పృశ్యత నివారణ కోసం మహాత్మా గాంధీ, డా. బిఆర్ అంబేడ్కర్ కంటే ముందే గళమెత్తిన అరుదైన మహనీయుడు, ఆదిహిందూ ఉద్యమ నిర్మాత మాదరి భాగ్యరెడ్డి వర్మ నిజాం పరిపాలన కాలంలోనే హైదరాబాద్ సంస్థానంలో దళితుల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అనన్యసామాన్యమైనదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన సేవలను స్మరిస్తూ హైదరాబాద్‌లోని కోఠి ఉమెన్స్ కాలేజీకి (ప్రస్తుతం తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం) వెళ్లే మార్గానికి, అలాగే కొన్ని ప్రాంతాలకు ఆయన పేరును నామకరణం చేసిందని అన్నారు. దళితుల విద్యా హక్కుల గురించి పోరాడిన గొప్ప వ్యక్తి ఆయనని, బాల్య వివాహాలు, మద్యపాన నిషేధం లపై ఆయన పోరాటం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, కమిషనర్ బి. కిషన్, వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, వార్డు అధికారి ఎస్. శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## రైతులను పట్టించుకోని ప్రభుత్వం.....

### జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని జమ్మికుంట



మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి జమ్మికుంటకు ధాన్యం అమ్మకానికి వచ్చిన రైతులకు అండగా ఉంటామని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం చల్లగరిగ కు చెందిన రైతులు ఐకెపి సెంటర్లో వరి దాన్యం కొనుగోలు చేయక ఇబ్బందులు పడుతూ మూడురోజుల నుండి జమ్మికుంటకు ధాన్యం అమ్మకానికి తీసుకువచ్చారని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి స్థానిక మిల్లర్లతో మట్లాడుతామని తెలిపారు. అక్కడ ఉన్న శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ మీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండాల్సిన మీరు మీ ప్రభుత్వం కనీసం ఐకెపి సెంటర్లు పరిశీలించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనీ ఇకనైనా మీరు మేల్కొని రైతులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బి ఎస్ పి నాయకులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

బీఎస్పీ సీనియర్ నాయకులు మొలుగూరి శ్రీనివాస్ తల్లి, మొలుగూరి



లక్షి ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం లోనీ వారి నివాసంలో శుక్రవారం బిఎస్పి నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘ్నునగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు), బీఎస్పీ సీనియర్ నాయకులు దొడ్డె సమ్మయ్య, మారపల్లి మొగిలయ్య , బిసి నాయకులు మామిండ్ల మల్లయ్య, సోషల్ మీడియా!!మీడియా ఇంచార్జ్ మంద జగన్, దళిత నాయకులు, దళితరత్న అవార్డు గ్రహీత, సరిగొమ్ముల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ బియ్యం సరఫరాలో రాష్ట్రంలో అగ్రస్థానంలో పెద్దపల్లి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

**30,690 మంది రైతుల నుండి రూ.634.82 కోట్ల ధాన్యం సేకరణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సీఎంఆర్ బియ్యం సరఫరాలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రబీ ధాన్యం కొనుగోళ్ల తాజా పరిస్థితిని వివరిస్తూ ఆయన ప్రకటన విడుదల చేశారు. మే 21న ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా 15005 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈ రబీ సీజన్ లో మొత్తం 177915 ఎకరాల్లో వరి సాగు కాగా, 406174 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జిల్లాలోని 311 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 267929 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి చేశామని, ఇందులో దొడ్డు రకం 267075 మెట్రిక్ టన్నులు, సన్న రకం 854 మెట్రిక్ టన్నులు ఉందని జిల్లా కలెక్టర్ వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా 124 రైస్ మిల్లులకు తరలిస్తున్నామని, ఇప్పటివరకు 265824 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు చేరగా కేంద్రాల్లో కేవలం 2105 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే నిల్వ ఉందన్నారు. జిల్లాలో మొత్తం 30690 మంది రైతుల నుండి కనీస మద్దతు ధర ప్రకారం రూ.634.82 కోట్ల విలువైన ధాన్యం సేకరించామని, అందులో 26493 మంది రైతులకు సంబంధించిన 213439.360 మెట్రిక్ టన్నుల ధాన్యానికి రూ.505.70 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ చేశామని, మిగిలిన రూ.129.12 కోట్ల చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఆన్ లైన్ డేటా నమోదు ప్రక్రియలో 29411 మంది రైతుల వివరాలు నమోదు చేసి 87 శాతం పూర్తి చేశామన్నారు. ధాన్యం రవాణా కోసం 580 ట్రక్కులతో పాటు ఆర్టీఏ అధికారుల సహకారంతో ట్రాక్టర్లను వాడుతున్నామని, కేంద్రాలకు 8802000 గన్నీ బ్యాగులు ఇవ్వగా గోదాముల్లో మరో 4 లక్షల గన్నీలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరిగాయని, 202425 ఖరీఫ్ లో రూ.689.78 కోట్ల ధాన్యం కొని రూ.114.72 కోట్ల బోనస్ ఇచ్చామని, 202425 రబీలో రూ.925 కోట్ల ధాన్యం కొన్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే 202526 ఖరీఫ్ లో రూ.845.89 కోట్ల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.155.23 కోట్ల బోనస్ ఇచ్చామన్నారు. సీఎంఆర్ బియ్యం సరఫరాలో జిల్లా అగ్రస్థానంలో ఉందంటూ 202425 ఖరీఫ్ లో 199592.652 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం ఇచ్చి 100 శాతం లక్ష  ్యం పూర్తి చేశామని, 202425 రబీలో 297915.128 మెట్రిక్ టన్నులతో 94 శాతం ప్రగతి సాధించామన్నారు. అదేవిధంగా 202526 ఖరీఫ్ లో 112923.616 మెట్రిక్ టన్నులతో 38 శాతం, 202526 రబీలో 3179.667 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేసి 2 శాతం ప్రగతి సాధించినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటనలో వివరించారు.

# ప్రజాసేవకు గుర్తింపుగా సంధ్యారాణికి రాష్ట్ర స్థాయి పదవి

కందుల సంధ్యారాణి నియామకం పట్ల హర్షం

జనగామ మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘన సన్మానం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణిని జనగామ మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కందుల సంధ్యారాణి ప్రజా సేవలో ఎన్నో సంవత్సరాలుగా విశేష కృషి చేస్తూ ప్రజల మనస్సుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఆమె ఎంపీటీసీగా, ఎంపీపీగా, రెండుసార్లు జెడ్పీటీసీగా ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. పార్టీ బలోపేతానికి, ఓబీసీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ఆమె సేవలను గుర్తించిన బిజెపి రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుల బాధ్యతలను అప్పగించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజల కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తడగొండ నరసయ్య,మాజీ మండల ఆద్యక్షులు కోడూరి రమేశ్,ఇరుగురాల శివకుమార్ శారద, అంకరి భరత్,బియ్యాల మహేందర్,మీస వికాస్,గుండబోయిన ప్రుద్వీరాజ్, ఆకునూరి రమేష్ తిరుమల, జనగామ సాగర్,కొట్టే నరేష్,గురువయ్య, బుంగ మహేష్, తిరుపతి తదితరులున్నారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డులు అందించాలి

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

రాష్ట్ర కమిటీ డిమాండ్

నవంబర్‌లో వార్షికోత్సవ సభ ఘనంగా నిర్వహించేందుకు

ప్రత్యేక కమిటీ నియామకం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డులు అందేలా వేగవంతం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో తీర్మానించారు. శుక్రవారం సికింద్రాబాద్ లోని పద్మిని హోటల్ లో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు ఆరెల్లి మల్లేష్, కట్కూరు మల్లేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేస్తోందని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం, అక్రిడిటేషన్ కమిటీల్లో అసోసియేషన్ ప్రతినిధులకు స్థానం కల్పించడం, రాష్ట్ర కమిటీలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టు వివరాలను సేకరించడం వంటి అంశాలపై సమావేశంలో తీర్మానాలు చేశారు. జిల్లాల వారీగా సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించారు. నవంబర్‌లో నిర్వహించనున్న వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని, ఇందుకోసం ఆహ్వాన కమిటీ చైర్మన్‌గా ఎల్ల సంతోష్ కుమార్, వైస్ చైర్మన్‌గా ఇడపాక సురేష్ కుమార్, కోశాధికారిగా నెమ్రాది వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కోసినోల్ల అరుణ్‌ను నియమించినట్లు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న, రాష్ట్ర నాయకులు డాక్టర్ దుర్గం నగేష్, కుంటోల్ల వెంకటస్వామి, ఈరోళ్ల పురుషోత్తం, చుంచు బాబు, తెడ్డు సాయిలు, మహేందర్, ఈ సురేష్, వెంకన్న, సాయిరాం, ఈదునూరి మహేష్ తోపాటు వివిధ జిల్లాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్ సూచించారు. శుక్రవారం జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ హెచ్చరికల మేరకు జిల్లాలో తీవ్ర ఎండలు, వేడి గాలులు వీచే అవకాశం ఉన్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన మాట్లాడారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12:00 నుండి 04:00 గంటల మధ్య ఎండలో బయటకు రాకుండా ఉండాలని, ఎండ సమయంలో బయట ఉన్నప్పుడు అధిక శ్రమకు దూరంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కోరారు. చెప్పులు లేకుండా బయటకు వెళ్లవద్దని, వేసవి ఎక్కువగా ఉండే సమయంలో వంట చేయడం మానుకోవాలని, వంట ప్రదేశాన్ని తగినంతగా గాలి వచ్చే విధంగా తలుపులు, కిటికీలను తెరవాలని తెలిపారు. దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు త్రాగాలని, ప్రయాణించేటప్పుడు తాగునీరు తీసుకెళ్లాలని కోరారు. ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆరఎస్) ఉపయోగించాలని మరియు నిమ్మరసం, వెన్న పాలు, లస్సీ, ఉప్పు కలిపిన పండ్ల రసాలను, అధిక నీరు ఉన్న సీజనల్ పండ్లను తినాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సూచించారు.

# పెద్దపల్లి వార్త



## గంజాయిపై పోలీసుల ఉక్కుపాదం

–డాగ్ స్క్వాడ్‌తో పోలీసుల విస్తృత తనిఖీలు

–గంజాయి పెంచినా, విక్రయించినా కఠిన చర్యలు

–సీఐ రంజిత్ రావు



**సుల్తానాబాద్, ప్రభాతవార్త :** గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు సుల్తానాబాద్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మండల కేంద్రంలోని బస్టాండ్, రైస్ మిల్లులు, ఇటుక బట్టీలు, ప్రజలు అధికంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లో శుక్రవారం పోలీసులు నార్కోటిక్ బృందం, డాగ్ స్క్వాడ్‌తో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ మత్తు పదార్థాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సందర్భంగా సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ.. గంజాయి పెంచడం, విక్రయించడం, రవాణా చేయడం, వినియోగించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి మొక్కల పెంపకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైస్ మిల్లులు, ఇటుక బట్టీల యజమానులు తమ పరిసర ప్రాంతాలపై నిఘా ఉంచాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రజలందరూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ తనిఖీల్లో ఎస్సై చంద్రకుమార్, అదనపు ఎస్సై అశోక్‌రెడ్డి, నార్కోటిక్ బృందం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వరి కొయ్యలు, పంట వ్యర్థాలు కాలిస్తే కేసు నమోదు చేస్తాం

–ఎస్సై రమేష్



**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండలం లోని రైతులు వరి పంట కోసిన తరువాత వరి కొయ కాలు అలాగే ఇతర పంట వ్యర్థాలు కాల్చి అగ్ని ప్రమాదాలకు కారుకులైన వారి పైన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఇలా జరగకుండా రైతులు సహకరించాలని ఎస్సై దీకొండ రమేష్ కోరారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ మీరు వరి కోసిన తర్వాత వరి కోయ కాళ్లు ఇతర పంట వ్యర్థాలను కాల్చి వేసి మీ భూములను పంట సాగుకు పనికిరాకుండా చేసుకుంటూ మీ వ్యవసాయాన్ని పాడు చేసుకుంటున్నారు ఇట్లా కాల్చడం వల్ల నేల లో గల కోటానుకోట్ల అన్ని రకాల సూక్ష ్మ జీవులు అలాగే ఇతర జీవరాశులు చనిపోయి భూమి నిర్వీర్యమైపోయి, పంటల సాగుకు పనికి రాకుండా నిస్సారం అవుతుంది మనం ఎన్ని రకాల ఎరువుల బస్తాలకు బస్తాలు కుమ్మరించిన వ్యర్థం అవుతుందని ఎందుకంటే ఈ సూక్ష ్మ జీవులు మన వేసిన యూరియా,డి.ఏ.పి, పోటాష్ ఇతర ఎరువులను మొక్కకు గ్రహించే రూపం లోకి మార్చుతాయి ఇది కాల్చడం వల్ల ఇవి అన్ని చనిపోతాయి, అప్పుడు పంట భూములన్ని కాలక్రమంగా పంటల సాగుకు పనికి రాకుండా పోతాయన్నారు.మరి కొయ కాలు ఇతర పంటల వ్యర్థాలు అవి మంచి సేంద్రియ పదార్థాలు, సూక్ష ్మ జీవుల వృద్ధికి ఇవి మంచి ఆహారం, భూమిలో సేంద్రీయ కర్బనం పెరగాలంటే వీటిని భూమిలో తప్పక కలిసి పోయేటట్లు చూడాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లో కాల్చకూడదు పశువుల ఎరువులు, సేంద్రియ ఎరువులు, చెరువు మట్టి వాడడం ఇతర పద్ధతులు చాలా మంది రైతులు మర్చిపోయారని పంటలు పండక పోవడానికి కారణమన్నారు.భూమిలోని సూక్ష ్మజీవులు చనిపోవడమే వరి కొయ కాలు కాల్చకుండా, ప్యాడి మల్చర్, రోటావాటర్ మొదలగు అనే ట్రాక్టర్ ద్వారా నడిచే యత్రాన్ని కోసిన వరి పొలంలో నడిపినప్పుడు, వరి కొయ్యకాళ్ళు చిన్నచిన్న ముక్కలుగా మారి భూమిలో కలసిపోతాయన్నారు.

చొప్పదండి వార్త




# కుట్రలు పన్నేది మీరు బురదజల్లేది ప్రభుత్వం పైనా ?

**ధాన్యం కొనుగోళ్లపై రాజకీయ లబ్ధికే ప్రతిపక్షాల విమర్శలు**

**ఎమ్మెల్యే సత్యం చొరవతో సజావుగా కొనుగోళ్ళు**

**బిజెపి బీఆర్ఎస్ లపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు**

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలంలో ధాన్యం కొనుగోళ్ల పై రాజకీయ లబ్ధి కోసమే బిజెపి, బీఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు, శుక్రవారం విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, సర్వపూర్ సర్పంచ్ జంగిలి హనుమంతు, నాయకులు మ్యాక లక్ష్మణ్, నక్క అనిల్ లు మాట్లాడారు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నేతృత్వంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా ధాన్యం సేకరణ వేగవంతం చేసేందుకు అర్ధరాత్రి వరకు



జిల్లా కలెక్టర్, ఎస్పీ, సివిల్ సప్లై అధికారుల సమన్వయంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని , కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ జరిపి రైతు పక్షపాతిగా నిలుస్తుంద న్నారు, కొనుగోలు కేంద్రాలలో ఆలస్యానికి కేంద్ర ప్రభుత్వం జిపిఎస్ సిస్టం ప్రవేశ పెట్టడమే కారణమని వారన్నారు, దీనికి తోడు గతంలో గోదాములో అధిక ధాన్యం నిల్వల సమస్య తలెత్తడం, దీన్ని కావాలని ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు బాధనా చేయాలని కుట్ర పడుతున్నాయని వారు ఆరోపించారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులు వరి వేస్తే ఉరే అన్న కేసీఆర్ మాత్రం వందల ఎకరాలలో వరి వేసుకొని రైతులను తప్పుతో పట్టించింది నిజం కాదా? అలాంటి పార్టీ నాయకులు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ కేంద్రాల వద్ద ఫోటోలకు ఫోజులిస్తున్నారని వీరికి కేంద్రాలకు వెళ్లే అర్హత కూడా లేదన్నారు, అంతేకాకుండా ప్రభుత్వంపై బురద జల్లేందుకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన రైస్ మిల్లులు తో కుమ్మక్కై ధాన్యం అన్లోడింగ్, కటింగ్ లకు రైతులను ఇబ్బందులు పాలు చేసేందుకు కుట్ర లేపుతున్నారని , మరోవైపు వారే కేంద్రాలకు వచ్చి మో సలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు, రైతులు ధాన్యం తరలింపునకు లారీల సమస్య నివారణకు మిల్లులకు తమ ట్రాక్టర్ల ద్వారా తరలించాలని, వారికి చార్జీలు కూడా అందజేయడం జరుగుతుందని సూచించారు, రైతులకు ఏ సమస్య ఉన్న వెంటనే ఎమ్మెల్యే నంబర్ కి ఫోన్ చేయాలని లేకుంటే తమకు తెలిపిన సమస్య పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు, ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పండిన ప్రజలు రైతులు నమ్మే పరిస్థితిలో లేరని, ఇప్పటికైనా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని వారు డిమాండ్ చేశారు,

## ఇందిరమ్మ గృహప్రవేశానికి హాజరైన సత్యప్రసన్న

రామడుగు, ప్రభాతవార్త :



మండలం లోని వెంకట్రావ్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అబ్దుల్ నబి రేష్మ ల నూతన ఇందిరమ్మ గృహప్రవేశం నకు శుక్రవారం నాడు కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న వెంకట్రామిరెడ్డి హాజరై వారి కుటుంబానికి నూతన వస్త్రాలు బహుమానం గా ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యప్రసన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ గృహాలను కట్టుకునేందుకు పేదలకు 5 లక్షలు రూపాయలు ఇవ్వడమనేది మంచి శుభ పరిణామమని, కూలీలకు,మేస్త్రీలకు ట్రాక్టర్ లకు చేతి నిండా పని దొరుకుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్,కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయండి

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలు పాటించండి**

**చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి శాసన సభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శుక్రవారం చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మండలం లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి అధికారులతో వడ్ల కొనుగోలు ను వేగవంతం చేయాలని, రైతుల సమస్యలను అర్థం చేసుకొని త్వరితగతిన పనులు జరిగేల చూడాలని తెలిపారు. అనంతరం మండలం లోని రైస్ మిల్లులను విజిట్ చేసి రైస్ మిల్లర్ల యాజమాన్యం,సిబ్బంది తో మాట్లాడి దిగుమతి అవుతున్న వడ్ల బస్తాలను లారీలలో తొందరగా అన్లోడ్ చేయించి రైతులకు సహకరించాలని, రైతులను ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమం లో రైతులు,మిల్లర్ల యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**రైస్ మిల్లర్లను హెచ్చరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల, ప్రభాతవార్త :

అన్నదాతలు ఆరుగాలం శ్రమకోర్చి పండించిన ధాన్యం విక్రయించేందుకు మార్కెట్ కు తీసుకొని వస్తే తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు రైస్ మిల్లర్లను హెచ్చరించారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలో పలు రైస్ మిల్లర్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భం గా కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ధాన్యం బస్తా 42 కిలోలు తూకం వేయాలని అంతకుమించి అదనంగా తూకం వేసిన ఆ రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదే విధంగా కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన రైతుల విజ్ఞప్తి మేరకు సమీపంలోని రైస్ మిల్లులను స్థానిక తహసీల్దార్ పోలీస్, వివిధ శాఖల అధికారుల తో కలిసి సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని రైతులకు మేలు చేయాలనే నిర్ణయాలు తీసుకుంటున్నారని, దీనికి వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం 42 కిలోలు మాత్రమే తూకం వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, పాక్స్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి, అశోక్, రాకేష్ రెడ్డి, ఐకెపి సెంటర్ నిర్వాహకులు మాజీ ఎంపిటిసిలు చేపూరి కృష్ణారెడ్డి, పడాల లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

## అపారభక్తికి ప్రతీకగా భారీ విరాళం అందజేసిన శ్రీపతి శ్రీనివాస్

మేడిపల్లి,ప్రభాతవార్త

మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం అవుతున్న శ్రీ మార్కండేయ స్వామి దేవస్థానం నిర్మాణం కొరకు కట్లకుంట గ్రామానికి చెందిన శ్రీపతి శ్రీనివాస్ s/o గంగరాజం శుక్రవారం 1.25000(అక్షరాల ఒక లక్ష ఇరువై ఐదువేలు ) భారీ విరాళం అందజేసి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా వారి కుటుంబానికి ఉండాలని కోరుకుంటూ కుమారుడు హరికృష్ణ కు సన్మానం చేశారు..ఈ కార్యక్రమం లో అధ్యక్షులు చేపూరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి బండారి రమేష్, ఉపాధ్యక్షులు కుందేన సత్యనారాయణ, కోశాధికారి మ్యాకల కిషోర్,సహాయ కార్యదర్శి పోతు అశోక్, సంఘ అధ్యక్షులు మ్యాకల రాజేశం, వజ్రలింగం, రవి ఆడెపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..

## రైతులకు 50శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు సిద్ధం

మల్యాల/ ప్రభాతవార్త

రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్ కు గాను 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు సరఫరా చేసేందుకు అందుబాటులో ఉన్నాయని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ తెలిపారు, వీటిని మండలంలోని మల్యాల, నూకపల్లి ,పోతారం, తకలపల్లి సహకార సంఘాల కు మొత్తం 650 క్వింటాళ్ల జీలగ విత్తనాలు అందుబా టులో ఉన్నాయని, ఆయా సొసైటీ పరిధి రైతులు రైతు వేదిక ల వద్ద వ్యవసాయ విస్తీర్ణ అధికారి తో పర్మిట్ తీసుకోవాలని, జీలుగా 30 కిలోల సంచి ధర 2452,50 ఉంటుందని, కావలసిన రైతులు తమ పట్టా పాస్ పుస్తకం ,ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో సంప్రదించాలన్నారు.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ 1,8కోట్లు

మల్యాల/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లోని హుండీల ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు, ఈ సందర్భంగా ఆలయంలో 34 రోజుల గాను భక్తులు వివిధ కానుకల రూపేన సమర్పించిన వాటిలో నగదు రూ ఒక కోటి 8 లక్షల 66 వేల 164 ఆదాయం సమకూరునట్లు ఆలయ అధికారులు వెల్లడించారు, లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనారెడ్డి, ఏ ఈ ఓ హరిహర నాథ్, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాజమోళి, ఆలయ ఉప ప్రధానార్చకులు మారుతీ ప్రసాద్, సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ధర్మేందర్ శ్రీనివాస్ టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, మహిళా కానిస్టేబుల్, హోంగార్డులు తిరుపతి, అన్నమయ్య, వెంకటేష్ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు

## ఎం ఫార్మసీ లో గుమ్లాపూర్ విద్యార్థిని కి గోల్డ్ మెడల్

చొప్పదండి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుమ్లాపూర్ విద్యార్థిని మండల శ్రీవిద్య కు ఎం ఫార్మసీ లో గోల్డ్ మెడల్ సాధించింది. ఉత్తమ ఔట్ గోయింగ్ స్టూడెంట్ గా నారిందర్ మోహన్ సూద్ గోల్డ్ మెడల్ ను ఎం ఫార్మసీ లో ఫమాస్యూటికల్ కెమిస్ట్రీ స్పెష లిజేషన్ లో 2024!!25 సంవత్సరానికి గాను ఈ అవార్డు ను శ్రీవిద్య అందుకుంది. ఊటీ లోని జె ఎస్ ఎస్ ఫార్మసీ కళాశాలలో ఎం ఫార్మసీ పూర్తి చేసింది. 10వ తరగతి వరకు గుమ్లాపూర్ ప్రభుత్వ పాఠశాల లో పూర్తి చేసింది. ఇంటర్ బై పి సి చొప్పదండి మండలం రుక్మాపూర్ లోని ప్రభుత్వ మోడల్ స్కూల్ లో పూర్తి చేసింది. బి ఫార్మసీ కరీంనగర్ తిమ్మాపూర్ లోని ఒక ప్రైవేటు కళాశాలలో పూర్తి చేసింది. ప్రస్తుతం పి హెచ్ డీ చేస్తుంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం తో పాటు ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు, హార్డ్ వర్క్ తో ఈ రికార్డు ను సాధించానని శ్రీవిద్య తెలిపింది. గోల్డ్ మెడల్ సాధించిన శ్రీవిద్య ను గ్రామస్తులు అభినందించారు.



# పల్లెల్లో మట్టి దందా..!

**అనుమతులు లేకుండా అక్రమంగా తరలింపు**

**బావుసాయిపేట, కొలనూర్ జోరుగా సాగుతున్న వైనం**

**పట్టించుకోని అధికారులు**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



పల్లెల్లో మట్టి దందా జోరుగా సాగుతుంది. ఇదంతా నిత్యం సాగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదనే అరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట, కొలనూర్ గ్రామాలలో పొద్దంతా సాగగా వివరాలు ఇలా ఉన్నాయి. కొలనూర్ గ్రామానికి చెందిన వీరవేణి వేణు తన 484/4/2 సర్వే నెంబర్ గల 120 గుంటల భూమిలో కొలనూర్ గొల్లపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా ఎక్సకవేటర్ సాయంతో అక్రమంగా మట్టిని తరలించారు. దీంతో వేణు తన భూమిలో ఎందుకు మట్టి తరలిస్తున్నారని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. ఈ విషయంపై తహసీల్దార్, పోలీస్స్టేషన్‌లో సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే బావుసాయిపేట గ్రామంలో వేకువజామున మొదలుకుని మట్టి దందాను సాగించారు. పంట పొలాల సాకుతో అక్రమంగా మట్టి దందాను సాగించి పలువురు వ్యక్తులు జేబులు నింపుకుంటున్నారు. అయితే రెవెన్యూ అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో మట్టి దందా చేసే వారికి మూడుపూవులు ఆరుకాయలుగా సాగుతుంది. ఇక ఎండ తీవ్రత నేపథ్యంలో అధికారులు సైతం కార్యాలయానికే పరిమితమవుతుండడంతో రాత్రి వరకు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ మట్టిదందాను సాగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వేములవాడ వార్త

## చందుర్తిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చందుర్తి / ప్రభాతవార్త**



చందుర్తి మండల కేంద్రంలో 1994 -95వ సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు, 31 సంవత్సరాల తర్వాత చందుర్తి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆనందోత్సాహాల మధ్య అట్టహాసంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అలనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమ దైనంది కార్యక్రమాల్లో బిజీగా ఉన్నప్పటికీ సుదూర ప్రాంతాల నుండి కార్యక్రమానికి తరలివచ్చి అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను, పూర్వ విద్యార్థులకు జ్ఞాపిక అందించి శాలువాతో సత్కరించారు. పూర్వ విద్యార్థి మార్త మల్లేశం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి సౌదీ అరేబియా నుండి వచ్చారు, అలనాటి ఉపాధ్యాయులు బండ లింగారెడ్డి, సుధాకర్ సిహెచ్ ప్రభాకర్,ఐ ప్రభాకర్ అమూల్యమైన సందేశాన్ని పూర్వ విద్యార్థులకు అందించారు, ఈ సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటి చెర్మెన్ ముకుంద రెడ్డికి సన్మానం

**రుద్రంగి ప్రభాత వార్త :**



వేములవాడ డివిజన్ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనెజ్మెంట్ ఏజెన్సీ (ఆత్మ) ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చెర్మెన్ తో పాటు 25 మంది కమిటి సభ్యులను నూతనంగా నియమించింది. చెర్మెన్ గా చందుర్తి మండలం రామరావుపల్లెకు చెందిన ముస్కు ముకుంద రెడ్డిని నియమించగా ఆయనను రుద్రంగి గ్రామానికి చెందిన ఆత్మ కమిటి సభ్యులు పిడుగు లక్ష్మీ లచ్చిరెడ్డి, కట్కూరి దాసు, దేశవేణి శ్రీనివాస్ లతో పాటు రుద్రంగి గ్రామ సర్పంచ్ గండి నారాయణ కలిసి శాలువతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వేములవాడ నియోజకవర్గ ప్రజలకు సుపరిచితులుగా అందరి మన్ననలు పొందిన ముస్కు ముకుంద రెడ్డిని ఆత్మ కమిటీ చైర్మన్ గా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియమించడం పట్ల ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, ఆత్మ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ముకుంద రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు.

## మత్తు పదార్థాల విక్రయాలు రవాణాపై కఠిన చర్యలు

**-ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి**

**ప్రభాత వార్త కోనరావుపేట:**



మత్తు పదార్థాలు విక్రయించిన రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని కొనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలో పలు గ్రామాలలో కిరాణా, పాన్ షాప్స్ బస్ట్ స్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు పోలీసు అధికారులు నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులు వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకుతెలియజేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని ఎస్ఐ పేర్కొన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎండల్లో సింగరేణి కార్మికుల అవస్థలు

**మాదాసి రామమూర్తి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



తెలంగాణను వడగాలులు వణికిస్తున్న వేళ సింగరేణి బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి హెచ్చరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో యథావిధిగా పని వేళలు కొనసాగించడం కార్మికుల ఆరోగ్యంతో చెలగాటమాడటమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వం ప్రజలకు మధ్యాహ్న వేళల్లో బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, సింగరేణి గనుల్లో మాత్రం కార్మికులు మండుటెండల్లోనే విధులు నిర్వర్తించాల్సి వస్తోందన్నారు. బయట ఉష్ణోగ్రత 45 డిగ్రీలకు చేరుకుంటే, ఓపెన్‌కాస్ట్ గనుల్లో అది 50 డిగ్రీల వరకు నమోదవుతోందని తెలిపారు. గనుల్లో అమర్చిన యంత్రాల సెన్సార్లే ఈ పరిస్థితిని స్పష్టంగా చూపిస్తున్నాయని పేర్కొన్నారు.డంపర్లు, షవల్స్, గ్రేడర్లు, డోజర్లు, వాటర్ ట్యాంకర్ల వంటి భారీ యంత్రాల్లో పనిచేసే కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. చాలా వాహనాల్లో ఏసీలు పనిచేయకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు. ఉదయం 10 గంటల తర్వాత గనుల్లో పని చేయడం అసాధ్యంగా మారుతోందని, ఈ పరిస్థితిని అధికారులు స్వయంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రాణ భద్రత దృష్ట్యా పని వేళల్లో మార్పులు చేయాలని ఆయన సూచించారు. మొదటి షిఫ్టును ఉదయం 6 గంటలకు, రెండో షిఫ్టును సాయంత్రం 4 గంటలకు ప్రారంభిస్తే ఎండ తీవ్రతను కొంతవరకు తప్పించవచ్చని తెలిపారు. ఈ మార్పుల వల్ల ఉత్పత్తిపై ఎలాంటి ప్రభావం ఉండదని, పైగా కార్మికులు ఆరోగ్యంగా పనిచేయడంతో ఉత్పాదకత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.

## తహసిల్దార్ హామీతో వృద్ధుల రిలే నిరాహార దీక్షల విరమణ

**చందుర్తి / ప్రభాత వార్త**



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో చార్వాక వృద్ధుల ఆశ్రమ స్థలంలో విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మాణాన్ని నిరసిస్తూ వృద్ధులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాలుగవ రోజు తాసిల్దార్ భూపతి హామీతో రిలే నిరాహార దీక్షలను విరమణ చేశారు, తాహసిల్దార్ భూపతి తన సిబ్బందితో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న శిబిరానికి చేరుకొని చార్వాక వృద్ధుల సంఘం నాయకులతో మాట్లాడుతూ చార్వాక వృద్ధుల సంఘం కు అన్యాయం జరగకుండా చూస్తామని, గతంలో ఇచ్చిన పట్టాను క్రమబద్ధరించుటకు కృషి చేస్తామన్నారు.అనంతరం వృద్ధులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో చార్వక వృద్ధుల సంఘం అధ్యక్షులు దప్పుల అశోక్, చార్వక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉచ్చిడి రాజిరెడ్డి, కేడీసీసీ కరీంనగర్ జిల్లా డైరెక్టర్ జలగం కిషన్ రావు చార్వక వృద్ధుల సంఘ నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇందూరి రాములు, కాటిపల్లి రాజిరెడ్డి, ఎండి హైదర్,నాసర్,ఎల్లాల గంగారెడ్డి, కొట్టే లింగన్న, దేవరాజు, ఎన్నం లింగయ్య, లింగంపల్లి రాజారాం, ఐలయ్య, విమల, ఈగ మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే పోలీస్ లక్ష్యం

**-చందుర్తి సీఐ రవీందర్**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



ప్రజల ప్రాణాల భద్రతే లక్ష్యంగా కృషి చేస్తున్నామని చందుర్తి సీఐ రవీందర్ అన్నారు. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంతంలో ప్రధాన రోడ్డుపై ప్రమాదకరంగా మారిన మూలమలుపు వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదల నివారణే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తరుచు ఇదే మూలమలుపు వద్ద ప్రమాదాలు జరుగుతుండడంతో చాలా మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు కుటుంబాలు క్షోభను అనుభవిస్తున్నాయని పేర్కొన్నారు. దీంతో ప్రత్యేకంగా మలుపు వద్ద ప్రమాదాల నివారణలో భాగంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇక్కడ ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లంబ రాజుయాదవ్, కానిస్టేబుల్ జగన్, యువకులు చల్ల జితేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటికి పైపులైన్

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పైప్ లైన్ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ జిన్న అనుష తెలిపారు. శుక్రవారం మండలంలోని పల్లిమక్త గ్రామంలో రెండవ వార్డులో 200 మీటర్ల మేర మంచి నీటి పైపులైన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా మని, ప్రజల ఆరోగ్యం, కనీస సౌకర్యాల కల్పనకు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు జిల్లా అనిల్ కుమార్, నందగిరి భూమేష్ గౌడ్, వార్డు సభ్యులు జాగిరి ఆనందం, జాగిరి కిరణ్, మొకెనపెల్లి బాలరాజు, జిన్న సమత అర్జున్, కదిరే అజయ్, నైశకర్, సిద్దయ్య, జాగిరి ప్రవీణ్, రజినీకాంత్ లు ఉన్నారు.

# తిరుమలాపూర్ రైతుల ఐక్యత అభినందనీయం :మంత్రి అడ్లూరి

విద్యుత్ నియంత్రిక,బోరు మోటార్ ప్రారంభం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ గ్రామ రైతులు సమిష్టిగా సొసైటీని ఏర్పాటు చేసుకోవడం, ధాన్యం కొనుగోలుకు రైతుల నుంచే నిధులు సేకరించి స్థలం కొనుగోలు చేయడం అభినందనీయమని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. రైతుల ఐక్యత ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అన్నారు.శుక్రవారం తిరుమలాపూర్ గ్రామంలోని ధ్యాన్య కొనుగోలు కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రిక, బోరు బావి పంపు సెట్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఈ రబీ సీజన్‌లో పెద్ద మొత్తంలో వరి, మొక్కజొన్న దిగుబడులు వచ్చాయని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, జిల్లాలో పండించిన ప్రతి గింజను ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.జగిత్యాల జిల్లాలో ఇప్పటికే 2.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి వెల్లడించారు. మిగిలిన ధాన్యం కొనుగోలుకు అధికారులు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని పేర్కొన్న మంత్రి, సమస్యలను చూసి వెనక్కి తగ్గే పరిస్థితి తమ ప్రభుత్వంలో లేదన్నారు.



సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ప్రజలతో కలిసి ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాపల్లి గంగన్న, ప్రధాన కార్యదర్శి జెల్లా అనిల్, రంగధామునీ పల్లి ,తిరుమలపూర్ సర్పంచులు జెల్లా అఖిల అనిల్, కాశ అంజలి గంగాధర్, విద్యుత్ ఏ డి ఈ వరుణ్ కుమార్, గొల్లపల్లి ,బతికేపల్లి ఏ ఇ రాకేష్ కుమార్,మధు, సర్పంచులు మ్యాక స్వామి,బెక్కెం గంగారాం,కొలగాని శ్రీలత గంగాచారి,దస్తగిరి పావని,కాసం రాజశేఖర్,రైతు పరస్పర సహకార సంఘం చైర్మన్ గాదె హన్మండ్లు ,సర్పంచులు, ఉపసర్పంచ్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో గంజాయి, మాదక ద్రవ్యాలపై విస్తృత తనిఖీలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, ధర్మపురి సీఐ రామ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది ట్రెయిన్డ్ డాగ్ స్క్వాడ్ సహాయంతో గంజాయి, ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల కోసం విస్తృత తనిఖీలు చేపట్టారు.జిల్లా వ్యాప్తంగా యాంటీ డ్రగ్ అండ్ నార్కోటిక్ టీమ్ ఆధ్వర్యంలో ప్రతి మండలంలోని ప్రధాన ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్న నేపథ్యంలో, గొల్లపల్లి మండల కేంద్రంలోని కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ షాపులు మరియు అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి యువతకు అవగాహన కల్పిస్తూ గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం ఆరోగ్యంతో పాటు కుటుంబ, సామాజిక జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. యువత అలాంటి నిషేధిత పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఎవరైనా గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగం నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

అదనపు కలెక్టర్ బిఎస్ లత

**పెగడపల్లి, ప్రభాతవార్త:**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత పేర్కొన్నారు. మండలంలోని బతికపల్లిలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూకొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి, మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిరక్ష ్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే



విధంగా చుడాలని అన్నారు. మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్, నిజాముద్దీన్, ఆర్ ఐ లు శ్రీనివాస్, జమున, ఐకెపి ఏపీఎం రవి వర్మ, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## మన్నెగూడెంలో ఈత, తాటి చెట్ల దగ్ధం..

**భీమారం, ప్రభాతవార్త:**మన్నెగూడెం గ్రామంలో వరుస అగ్ని ప్రమాదాలు గౌడ కులస్థుల జీవనాధారాన్ని దెబ్బతీశాయి. గ్రామంలో సుమారు 137 మంది గౌడ కుటుంబాలు సంప్రదాయ గీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తుండగా, ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాల్లో వందలాది ఈత, తాటి చెట్లు దగ్ధమవడంతో వారు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో రైతులు పొలాల్లో మిగిలిన పంట అవశేషాలకు నిప్పు పెట్టే సమయంలో మంటలు అదుపుతప్పి చెట్లకు వ్యాపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గత వారం రోజులుగా గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహించడం, గ్రామ సభలో తీర్మానాలు చేయడం, గ్రామ మైక్ ద్వారా రైతులకు హెచ్చరికలు జారీ చేయడం వంటి చర్యలు చేపట్టినా ప్రమాదాలు ఆగడం లేదని గౌడ కులస్థులు చెబుతున్నారు. గ్రామ చుట్టుపక్కల ఉన్న ప్రభురాయుడి కుంట సమీపంలో 150 ఈత చెట్లు, చెరువు వెనకాల మరో 100 ఈత చెట్లు, బోడ బిల్క్ ప్రాంతంలో 120 ఈత చెట్లు, గ్రామ సమీప తాటి వనంలో సుమారు 200 ఈత–తాటి చెట్లు, తంగేలా బోడ ప్రాంతంలో మరో 100 ఈత చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. మొత్తం మీద వందల సంఖ్యలో చెట్లు కాలిపోవడంతో గీత కార్మికుల ఉపాధికి తీవ్ర విఘాతం ఏర్పడింది. ఈత, తాటి చెట్లు గౌడ కుటుంబాలకు కేవలం చెట్లు మాత్రమే కాకుండా వారి ఆర్థిక బలమైన ఆధారం. ఒక్కో చెట్టు పెరగడానికి సంవత్సరాలు పట్టడం, వాటి ద్వారా వచ్చే ఆదాయంతోనే కుటుంబాలు జీవనం సాగించడం జరుగుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో చెట్లు కాలిపోవడం వల్ల వారి భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు వ్యవసాయ క్షేత్రాల్లో మంటలు వేయడంపై కట్టుదిట్టమైన నియంత్రణ అవసరమని, గ్రామ స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే నష్టపోయిన గౌడ కుటుంబాలను ప్రభుత్వం వెంటనే గుర్తించి ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కాలిపోయిన ఈత–తాటి చెట్ల పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ధర్మపురి వార్త

## మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలపై దృష్టి సారించాలి

**ధర్మపురి,ప్రభాతవార్త**



రైతులు కేవలం సాంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం సాగు చేయడం కాకుండా మార్కెట్ లో డిమాండ్ ఉన్న వాటిని సాగు చేయడానికి ప్రయత్నించాలని పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా. వై స్వాతి అన్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయం ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సాగుపై రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త స్వాతి మాట్లాడుతూ వ్యవసాయ సాగులో యూరియా వాడకం,పంటల మార్పిడి,పకృతి వ్యవసాయం ,తెగుళ్ల కలుపు పచ్చి రొట్ట పంటల సాగు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే స్థానిక వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ రైతులు వరి పంట కోసిన తర్వాత వాటి అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నవ్య, క్లస్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సేంద్రియ సాగుపై రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వేణుగుమట్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు సేంద్రియ వ్యవసాయం, పంటల సమగ్ర యాజమాన్యం, నేల ఆరోగ్య పరిరక్షణ, ఎరువుల సమతుల వినియోగంపై శాస్త్రవేత్తలు విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్త కోలి భవ్య మాట్లాడుతూ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులు, జీవ ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు, నేల సారాన్ని కాపాడే విధానాలపై రైతులకు వివరించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ సేంద్రియ పద్ధతుల వైపు రైతులు మొగ్గుచూపాలని సూచించారు.టీచింగ్ అసోసియేట్ అష్ఫాక్ విశ్వవిద్యాలయం విడుదల చేసిన వరి రకాల ప్రత్యేకతలు, అధిక దిగుబడి సామర్థ్యం, సాగుకు అనుకూలమైన విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఏఈఓ సంధ్య ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలు, రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీలు, సేవల వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాస్త్రవేత్తలను తమ పంటల సమస్యలపై ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించడం ద్వారా దిగుబడులు పెరగడమే కాకుండా, సాగు ఖర్చులు తగ్గే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియామకం అయిన దుమాల రాజ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసి నియామకానికి సహకరించిన ఎమ్మెల్యేని కలిసి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమాల రాజ్ కుమార్ ఈ సందర్భంగా స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పటిష్ఠానికి కృషి చేయాలని అన్నారు.గట్టు సతీష్ సమీండ్ల శ్రీనివాస్ శేఖర్ గౌడ్ బొల్లరపు గిరిధర్ సురేందర్ శ్రీరామ్ భిక్షపతి పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు



### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాగా అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమం శుక్రవారం జగిత్యాల పట్టణం సుమంగళి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన శాఖ కార్పోరేషన్ చైర్మన్ తిరుపతి పాల్గొన్నారు...ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూఅభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజా సమస్యలే పరిష్కారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. 99 రోజులపాటు పది అంశాలపై ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు గ్రామ, మండల, నియోజకవర్గ మరియు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు నివేదికలను తయారుచేసి దశలవారీగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యకు ప్రాధాన్యమిస్తుందని ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. జగిత్యాల నియోజకవర్గానికి సంబంధించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు స్థలం కేటాయించామని తెలిపారు. జగిత్యాలలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుపై నడుస్తున్న వివాదంపై అపోహలు నమ్మవద్దని అన్నారు.. కేంద్రీయ విద్యాలయానికి అవసరమైతే మరో మూడు ఎకరాల స్థలం కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది అధిక మొత్తంలో వరి, మొక్కజొన్న దిగుబడులు వచ్చాయని ఇప్పటి వరకు జగిత్యాల జిల్లాలో 35 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశామని 2.60 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఈ సందర్భంగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. జిల్లాలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువవుతున్నాయని తెలిపారు. జగిత్యాల, రాయికల్ మున్సిపల్ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమృత్ 2. వీ పథకాలు అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయానికి స్థలం ఏర్పాటుకు కృషి చేశామని అన్నారు.జిల్లాలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, చేయూత పెన్షన్లు వంటి పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతోందన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన, విద్యా మరియు వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల, మెట్ పెల్లి, కోరుట్ల, రాయికల్ ధర్మపురి మున్సిపల్ చైర్మన్లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, వివిధ స్థాయిల ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, వివిధ శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పనులను ఒత్తిడితో కాకుండా బాధ్యతాభావంతో నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



పనులను ఒత్తిడితో కాకుండా బాధ్యతాభావంతో నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లాస్థాయి సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ జె అరుణ శ్రీతో కలిసి ఆయన మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా, పూర్తి సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో వేగంగా పరిష్కరించగలమని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత 2 సంవత్సరాల 6 నెలలుగా చేపట్టిన వినూత్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, వారి నుంచి ప్రత్యక్షంగా స్పందనను, ఫీడ్‌బ్యాక్‌ను స్వీకరించేందుకు ప్రభుత్వం ఈ 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి వారం ఒక్కో శాఖకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో ప్రజల నుంచి వచ్చిన వినతుల ఆధారంగా సమస్యల పరిష్కారానికి నేడు జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రజల నుంచి వచ్చిన సలహాలు, సూచనల ప్రకారం మరిన్ని మార్పులు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో క్లియరెన్స్ పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని, ఇది నా బాధ్యత అని ప్రతి అధికారి భావించి పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పనులను కేవలం బాధ్యతగా కాకుండా పూర్తి ఆసక్తితో చేసినప్పుడే సమాజానికి ఆశించిన సానుకూల ఫలితాలు వస్తాయని, కాలానుగుణంగా వచ్చే మార్పులను అధికారులు అలవర్చుకోవాలని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు తమదైన బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల ముఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



పట్టణాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 42వ వార్డు లో రోటరీ పార్క్ పక్కన 48 లక్షలతో నూతనంగా వేసిన బీటీ రోడ్డు ను శుక్రవారం ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ బీటీ రోడ్డు పక్కన టైల్స్ తో చిన్న వర్షపు నీటి డ్రైన్ ను ఏర్పాటు చేస్తాం..తద్వారా బీటీ రోడ్డు పాడవకుండా ఉంటుంది.వార్డు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని,పట్టణం లో పన్ను వసూలు, ప్రజలకు తాగు నీటి సరఫరా , పచ్చదనం పరిశుభ్రత, కరెంట్ వృథా లేకుండా,తడి పొడి చెత్త వేరుగా ఇచ్చేలా కృషి చేయాలని అన్నారు.ప్రజలు ప్లాస్టిక్ చెత్త రెండు కలిపి ఇవ్వడం వల్ల డంపింగ్ యార్డు లు కూడా సరిపోవు అన్నారు.జగిత్యాల పట్టణ భావి తరాలకు ఉపయోగంగా అన్ని పార్టీల కౌన్సిలర్ లను కలుపుకొని సలహాలు సూచనలు తీసుకొని ముఖ్య అజెండా రూపొందించాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, టి పి సి సి సెక్రటరీ బండ శంకర్,కమిషనర్ సత్య ప్రణవ్, కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం ,గోలి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్,సీనియర్ నాయకులు కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ , అడువల లక్ష్మణ్, మన్సూర్,డా.నరహరి, ధ్రీ వరుణ్, ఆనంద్,,వార్డు నాయకులు నకుమల్ల రాజు ,దాసరి ప్రవీణ్, లక్ష్మీ నారాయణ,పోతునుక మహేష్, వార్డు ప్రజలు,కౌన్సిలర్ లు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎబిసి సెంటర్ ప్రారంభం

### -విద్యుత్ కనెక్షన్‌పై సందిగ్ధత...!

### -ప్రారంభోత్సవ హడావిడేనా....?

**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:**



నగరంలో వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జంతు సంరక్షణ, జనన నియంత్రణ కేంద్రం (ఎబిసి సెంటర్) శుక్రవారం ప్రారంభమైంది. దాదాపు రూ.43 లక్షల అంచనా వ్యయంతో నిర్మించినట్లు తెలుస్తోంది. అయితే,కేంద్రం ప్రారంభమైనప్పటికీ విద్యుత్ సరఫరా ప్రక్రియ ఇంకా పూర్తికాకపోవడంపై స్థానికంగా చర్చ నడుస్తోంది. సాంకేతిక కారణాలతోనే కరెంట్ కనెక్షన్ ఆలస్యమైందా..లేక హడావిడిగా ప్రారంభించారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

#### అత్యాధునిక వసతులతో కేంద్రం ఏర్పాటు

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 6వ డివిజన్ బొమ్మకల్ ప్రాంతంలో ఈ కేంద్రాన్ని మేయర్ కొలగాని శ్రీనివాస్, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, పలువురు కార్పొరేటర్లు కలిసి అధికారికంగా ప్రారంభించారు.భారత జంతు సంక్షేమ బోర్డు మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కేంద్రాన్ని నిర్మించారు.ఈ కేంద్రంలోకెనల్స్ 20 ప్రీఆపరేటివ్, 18 పోస్ట్ఆపరేటివ్ కెనల్స్ తో పాటు అత్యాధునిక ఆపరేషన్ థియేటర్, సర్జికల్ పరికరాలు, షాడోలెస్ ల్యాంప్, ఎలక్ట్రోకాటరీ యంత్రం,వ్యాక్సిన్ల భద్రతకు రిఫ్రిజిరేటర్, జంతువుల ఆహారం కొరకు ప్రత్యేక వంటగది ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

#### విద్యుత్ సరఫరా ఎలా..?

కేంద్రంలో అన్ని వసతులు కల్పించినప్పటికీ, కీలకమైన విద్యుత్ కనెక్షన్ ప్రక్రియ పూర్తి కాకపోవడంపై జంతు ప్రేమికులు, ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఆపరేషన్ థియేటర్ నిర్వహణ, వ్యాక్సిన్ల నిల్వ వంటివన్నీ విద్యుత్‌తో ముడిపడి ఉన్నందున.. కరెంట్ లేకుండా కేంద్రం పూర్తి స్థాయిలో ఎలా సేవలందిస్తుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రాథమిక అవసరాలైన విద్యుత్, నీటి సరఫరా వంటి పనులను ముందే వంద శాతం పూర్తి చేయాల్సి ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

#### పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలి..?:

నగరంలో రోజురోజుకూ వీధి కుక్కల బెడద పెరుగుతుండటంతో ఈ కేంద్రం సేవలు అత్యంత కీలకంగా మారనున్నాయి. కేవలం ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా, విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుని తక్షణమే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని నగరవాసులు కోరుతున్నారు. ఈ సాంకేతిక సమస్యను త్వరగా అధిగమించి, కేంద్రాన్ని పూర్తి స్థాయిలో నిరంతరాయంగా నడపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

#### విద్యుత్ సరఫరా ఉంది

**-మేయర్ కొలగాని శ్రీనివాస్**

విద్యుత్ సరఫరా ఉంది. ఎబిసి సెంటర్ అన్ని వసతులతో పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంది. విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు.

#### తాత్కాలిక కనెక్షన్ ఉంది

**-దేవేందర్ రెడ్డి,డిఈ**

ఎబిసి సెంటర్ లో ప్రస్తుతం తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ ఉంది.ఒకటి,రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో శాశ్వత విద్యుత్ సరఫరా అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం ఉన్న విద్యుత్ సరఫరాతో ఆపరేషన్లు చేయచ్చు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

**రామగిరి ప్రభాతవార్త**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ప్రధాన రహదారి వద్ద ఉన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు మరియు ఓవర్‌లోడ్ సమస్యలను శుక్రవారం ఏ ఈ కోరండ్ల మహేందర్ రెడ్డి తో కలిసి గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామిపరిశీలించారు.గ్రామ ప్రజల అవసరాలు, విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు మరియు భవిష్యత్తులో తలెత్తే సమస్యలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత ప్రాంతాలను పరిశీలించి, అవసరమైన చోట్ల ఫేజ్ మార్పులు మరియు కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఇతర సాంకేతిక చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు .

# బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

రామగిరి ప్రభాతవార్త




భూమి పట్ట చేస్తా అని మోసం చేసిన వ్యక్తి నీ అరెస్ట్ చేసినట్లు మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ తెలిపారు. శుక్రవారం రామగిరి పోలీస్ స్టేషన్ లో నిందితున్ని అరెస్ట్ చేసి వివరాలు వెల్లడించారు. కరీంనగర్ కి చెందిన వావిలాల మహేందర్ రెడ్డి తన మామయ్య కు చెందిన భూమి దొంగతుర్తి గ్రామంలో ఉంది. ఇట్టి భూమిని వారసత్వంగా మహేందర్ రెడ్డి భార్య శైలజ కి పట్టా చేస్తా అని మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన కౌటం రమేష్ నమ్మబలికాడు. అందుకు గాను 5 లక్షల రూపాయలు అవుతుందని తెలుపగా మొదట 2 లక్షలు, రెండవ విడతగా 1,75,000 రూపాయిలు చెల్లించారు. భూమి విషయంపై పలు మార్లు రమేష్ ను అడుగగా మరల 4 లక్షలు కావాలని అడిగాడు. మరల డబ్బులు ఎందుకు అడుగుతున్నారు అని అడిగితే ఇదే చివరి సారి అని తెలుపగా మరల 3 లక్షల 25 వేల రూపాయలు చెల్లించారు. భూమి విషయంపై అడిగితే నానా బూతులు తిడుతూ ఫోన్ కట్ చేస్తున్నాడు. నేను కట్టాలి , తర్వాత నిన్ను కలుస్తాను అని రమేష్ కి మహేందర్ రెడ్డి తెలిపాడు. ఫిబ్రవరి 17 కలవచర్ల శివారులో నా బైక్ కి అడ్డం వచ్చి గొడవ పడి తిట్టి అతని వద్ద ఉన్న లక్ష రూపాయలు తీసుకొని వెళ్ళాడు. ఇట్టి విషయంపై రామగిరి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా కౌటం రమేష్ ను అరెస్ట్ చేసి 50 వేల. రికవరీ, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్, ఎఎస్ఐ స్వామి, సిబ్బంది దుబాసి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

ఎపిఎ జి.యం

రామగిరి ప్రభాతవార్త

క్రమశిక్షణ, అంకిత భావంతో విధులు నిర్వహించాలనిఅడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ3 !! ఏ.పీ.ఏ ఏరియా జి.యం. కార్యాలయ ఉద్యోగులకు శుక్రవారం మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వహించి సంస్థ స్థితిగతులతో పాటు, ఏరియా ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన కల్పించి, ఉద్యోగులకోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు హాజరై ఉద్యోగులందరికీ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ, క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేసి, పని గంటలను వృధా చేయకుండా విధులు నిర్వహించాలని అన్నారు. జి.యం. కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు ప్రత్యక్షంగా సంబంధం లేకపోయినా పరోక్షంగా సంబంధం ఉంటుందని, గనుల కార్యకలాపాలకు సంబంధించి దిశా నిర్దేశం జి.యం. కార్యాలయంలోని వివిధ విభాగాల ద్వారా జరుగుతుందని, కావున హోదాకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో కూడిన విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. భవిష్యత్తులో కంపెనీ లక్ష్యాలకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. తదుపరి సంస్థ అభివృద్ధికి సంబంధించి హాజరైన ఉద్యోగుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియంలు బి.వి.సత్య నారాయణ, బండి సత్య నారాయణ, ఐఈ డిజిఎం బి.టి. మురళీ కృష్ణ, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డివై పిఎం సునీల్ ప్రసాద్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# వెంటనే కేంద్ర విద్యాలయం ప్రారంభించాలి

విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయం వద్దు..
కేంద్రీయ విద్యాలయం కోసం 5 ఎకరాలు కేటాయించాలి
ఎమ్మెల్యే హయాంలో జరిగిన ప్రతి అభివృద్ధి పనులపై
విజిలెన్స్ విచారణ చేపట్టాలి
కేంద్ర ప్రభుత్వం నిధుల్లో భారీ అవినీతికి పాల్పడ్డారు
చిత్తశుద్ధి ఉంటే యావర్ రోడ్డును వెంటనే విస్తరించాలి
బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయం వద్దు.కేంద్రీయ విద్యాలయం కోసం 5 ఎకరాలు కేటాయించాలి"... జగిత్యాల ఎమ్మెల్యే హయాంలో జరిగిన ప్రతి అభివృద్ధి పనులపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి. కేంద్ర ప్రభుత్వం నిధుల్లో భారీ అవినీతికి పాల్పడ్డారు.. వీటిపై విచారణకు ఎమ్మెల్యే సంజయ్ సిద్ధమా..?? అని బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు. ఈ సందర్భంగా భోగ శ్రావణి మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని ప్రభుత్వ ప్రజాప్రతినిధులను కోరారు. ఎంపీ ధర్మపురి అర్వింద్ కృషితో జిల్లాకు నవోదయ విద్యాలయం రెండో విద్యా సంవత్సరంలో విజయవంతంగా కొనసాగుతోందని, ఇప్పుడు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశం ఉందన్నారు.కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కోసం కనీసం 5 ఎకరాల స్థలం అవసరమని, చల్‌గల్ ప్రాంతంలోని స్థలమే అందుకు అనువైనదని పేర్కొన్నారు. "2 ఎకరాల స్థలం ఉంటే రిజెక్ట్ అవుతుందని తెలిసినా ఎందుకు కేటాయించారు? వెంటనే 5 ఎకరాల స్థలం కేటాయిస్తే అద్దె భవనంలో తరగతులు ప్రారంభించే అవకాశం ఉంటుంది" అని అన్నారు. వాలంటరీ బోర్డు సభ్యురాలు అనితతో పాటు కలెక్టర్ కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కావాలనే ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కేంద్రీయ విద్యాలయం కోసం కేవలం రెండెకరాలు మాత్రమే మంజూరు చేయించుకొని వచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. విద్యార్థులకు అణువుగా లేని వేరే ప్రాంతాల్లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు అంత అనుకూలంగా ఉండదని, విద్యార్థులు, విద్యార్థుల తరలిదండ్రులు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ విద్యార్థుల ఇబ్బందులను పక్కనపెట్టి తన స్వార్థం కోసం ఎమ్మెల్యే సంజయ్ అక్కడే స్థలం కేటాయించాలని పట్టు పట్టడం సరికాదన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు కనీసం 20 ఎకరాల భూమి అవసరమని, విద్యార్థుల అంశంలో ఎమ్మెల్యే సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. "పిల్లల భవిష్యత్తు కోసం రాజకీయాలు పక్కన పెట్టాలి" అన్నారు. కేవలం తనకు రావలసిన బిల్లుల కోసమే పార్టీ మారారని, జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసం కాదని తమకు, నియోజక వర్గ ప్రజలకు తెలుసు అన్నారు. ఇక జగిత్యాల మున్సిపాలిటీలో కేంద్రం నుంచి వచ్చిన రూ.62 కోట్ల నిధుల పనుల్లో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇప్పటికే పూర్తయిన సీసీ రోడ్ల పనులకే మళ్లీ టెండర్లు పిలుస్తున్నారని, 1 నుంచి 48 వార్డుల వరకు జరిగిన పనుల్లో స్కాం జరిగిందని పేర్కొన్నారు. "జగిత్యాల మున్సిపాలిటీలో రూ.60 కోట్ల పనుల స్కాంను బయటపెడతాం. ప్రజాధనం దుర్వినియోగం అవుతోంది. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని హెచ్చరించారు. చెట్ల పేరుతో డివైడర్లను మార్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. చెట్ల పనులు, డివైడర్లు, రూ.62 కోట్ల అభివృద్ధి పనులు, 2బీహెచ్‌కే ఇళ్ల నిర్మాణాలపై, ఎమ్మెల్యే హయాంలో జరిగిన ప్రతి అభివృద్ధి పనులపై విజిలెన్స్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.తాను మున్సిపల్ చైర్ పర్సన్ గా పనిచేసిన సమయంలోనే డివైడర్లను కట్టకుండా అడ్డుకున్నారని, కానీ తాను మాత్రం ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేవిధంగా డివైడర్ల నిర్మాణం చేపట్టినట్టు గుర్తు చేశారు. అలాగే ఎంపీ అర్వింద్ తీసుకొచ్చిన నేషనల్ హైవేలు, బైపాస్‌లపై స్థానిక నేతలు స్పందించడం లేదని విమర్శించారు. యావర్ రోడ్ విస్తరణపై టిడిఆర్ తీర్మానం ఆమోదమైనా పనులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నిస్తూ, "చిత్తశుద్ధి ఉంటే యావర్ రోడ్ విస్తరణ చేసి చూపండి" అన్నారు. యావర్ రోడ్డు విస్తరణను ఉద్దేశపూర్వకంగానే జగిత్యాల ఎమ్మెల్యేనే అడ్డుకుంటున్నారని అంటూ ఆయనకు కావలసిన వ్యక్తులే బయట ప్రచారం చేస్తున్నది నిజం కాదా అని ప్రశ్నించారు.

# 10వ తరగతిలో 7.0 జిపిఎ సాధించిన విద్యార్థులకు కార్పొరేట్ విద్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలల్లో చదువుకునే సువర్ణావకాశం లభించిందని పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ పేర్కొన్నారు. మార్చి 2026 లో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో 7.0 జిపిఎ లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన గ్రామీణ ప్రాంత ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ విద్యార్థులు దీనికి అర్హులని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వివరించారు. అర్హత గల విద్యార్థులు మే 22 నుండి జూన్ 05 లోపు ఈపాస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఎయిడెడ్, ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలు, కేజిబివి, నవోదయ, కేంద్రీయ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు మాత్రమే అర్హులని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి స్పష్టం చేశారు. విద్యార్థులు గత 5 సంవత్సరాల చదువు ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం, సీబీఎసఈ, కేంద్రీయ, నవోదయ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం మొదటి అంతస్తులోని రూమ్ నెం. 232 లో గల కార్యాలయాన్ని సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తుతో పాటు 10వ తరగతి పత్రం, మీసేవ ద్వారా పొందిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ అప్‌లోడ్ చేయాలన్నారు. ఇతర పూర్తి వివరాల కోసం కార్యాలయ పని దినములలో సంప్రదించవచ్చని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పేర్కొన్నారు.

# వాజేడు లోని వ్యవసాయ మార్కెట్ ధాన్యాగార నిల్వ కేంద్రాన్ని సందర్శించిన ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్

ప్రబాత వార్త వాజేడు

వాజేడు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ధాన్యాగార నిల్వల కేంద్రాన్ని అధికారులతో కలిసి ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మార్కెట్ కమిటీ అధికారులతో మాట్లాడుతూ ములుగు జిల్లాలో మొక్కజొన్న పండించిన రైతుల వద్ద నుండి త్వరితగతిన కొనుగోలు పూర్తి చేయాలని, అదేవిధంగా కొనుగోలు చేసిన మొక్కజొన్న లను మార్కెట్ గిడ్డంగులకు వెనువెంటనే తరలించాలని సూచించారు. తద్వారా అటు రైతులకు గాని ఇటు వ్యాపారస్తులకు గాని నష్టం ఉండదని సూచించారు. మొక్కజొన్న ల రవాణాకు వాహనాల కొరత ఉంటే వెంటనే స్థానిక అధికారుల సహాయం తీసుకోవాలని సూచిస్తూ, తగిన మోలిక వసతులు ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ భట్, ములుగు డిఎస్పి రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్,ఏటూరు నాగారం సిఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గుట్టపై గణన

ప్రబాత వార్త వాజేడు

పెనుగోలులో పగడ్బందీగా సెన్సెస్ గుట్ట పైకి వెళ్లి జనగణన చేసిన అధికారులు. ప్రభాతవార్త వాజేడు ములుగు జిల్లా వాజేడు మండలం గుట్టపై ఉన్న పెనుగోలు గ్రామానికి జనగణన అధికారులు వెళ్లి విజయవంతంగా జనగణన చేశారు. మండల కేంద్రానికి 18 కిలోమీటర్ల దూరంలో గుట్టలపై రహదారి సౌకర్యం లేని గ్రామము పెనుగోలు అక్కడికి వెళ్లాలంటే నానా అవస్థలు పడి వెళ్లాలి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేటర్ రాంబాబు, సూపర్వైజర్ శ్రీకాంత్ తో కలిసి గురువారం తెల్లవారుజామునే పెనుగోలు గ్రామానికి ప్రయాణమై స్థానిక సహాయకుడు రజనీకాంత్ సహకారంతో గుట్టల పైకి ప్రయాణం చేసి గుట్టల పై నివసిస్తున్న 10 కుటుంబాల వివరాలు సేకరించారు. అక్కడ మొత్తం 32 మంది నివసిస్తున్నట్లు వారు గుర్తించారు. ఎంతో కష్టపడి విధులు నిర్వర్తించిన ఎన్యుమరేటర్ రాంబాబును, సూపర్వైజర్ శ్రీకాంత్ ను మండల అధికారులు అభినందించారు.

